2018 - 2019


# విశాలాంధ్ర

## కృష్ణాజిల్లా

శుక్రవారం 1 జూన్ 2018 | విజయవాడ | 12 పేజీలు


* 01-06-2018 విశాలాంధ్ర *



## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం




విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : ఆంధ్రప్రదేశ్ ఎన్.సి.సి. డైరెక్టరేట్, కాకినాడ గ్రూపు ఆదేశాలమేరకు మూడో (ఆంధ్ర) అశ్వికదళ ఎన్.సి.సి. ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేకదినం నిర్వహించినట్లు ఆశాఖ ఉన్నతాధికారి కల్నల్ కేబీ మృత్యుంజయ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించి నగరంలోని వివిధ ఎన్.సి.సి. విభాగాలకు చెందిన క్యాడెట్లు ఆంధ్రలయోల కళాశాల నుండి పి.బి.సిద్ధార్థా కళాశాల వరకు నిర్వహించారు. పొగాకు పదార్థాల వల్ల కలుగుతున్న నష్టాలను ఎన్.సి.సి. క్యాడెట్లు ప్రజలకు వివరించారు. అంతేకాకుండా పొగాకు నుండి ప్రజలను దూరం చేయడానికి కావలసిన ప్రత్యామ్నాయమార్గాల గురించి విశ్లేషించారు. ప్లకార్డులు, బ్యానర్లు ద్వారా ధూమపానం మొదలైన మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రలయోల కళాశాల అశ్వికదళ, వాయుసేనకు చెందిన ఎన్.సి.సి. విభాగాలకు చెందిన క్యాడెట్లు, వివిధ కళాశాల ఎన్.సి.సి. విభాగాలకు చెందిన క్యాడెట్లు, ఏ.ఎన్.వో.లు కెప్టెన్. డాక్టర్ ఎన్.సురేష్‌బాబు, మధు, ఫ్లైయింగ్ ఆఫీసర్ జాన్సన్, సీనియర్ క్యాడెట్ మొవ్వ దినేష్ పర్యవేక్షించారు.

2

ఈనాడు
అమరావతి
శుక్రవారం 1 జూన్ 2018 01-06-2018 20 పేజీలు

# విజయవాడ తూర్పు

## పొగాకు వద్దు.. ఆరోగ్యం ముద్దు




ప్రదర్శనలో పాల్గొన్న కేడెట్లు

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** అవగాహనతోనే అనర్థాలను అరికట్టవచ్చని 3వ అశ్వికదళ ఎన్‌సీసీ ఉన్నతాధికారి కల్నల్ కెబి మృత్యుంజయ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎన్‌సీసీ కేడెట్లు లయోల కళాశాల నుంచి పీబీ సిద్ధార్థ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ధూమపానం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కెప్టెన్ ఎన్.సురేశ్‌బాబు, మధు, ఫ్లైయింగ్ ఆఫీసర్ జాన్సన్, మొవ్వ దినేష్ పర్యవేక్షించారు.

2

* ఆంధ్ర ప్రభ : 03.07.2018 *



ఆంధ్రప్రభ

# తెలుగు వారి ఖ్యాతిని ఇనుమడింపచేసిన 'పింగళి'

- బాపు మ్యూజియంలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ విద్యార్థులు



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ డాక్టర్ వాణీ మోహన్

విజయవాడ సిటి, ఆగస్టు 2 (ప్రభ న్యూస్) : పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా జాతీయ పతాక రూపకర్తమైన వెంకయ్య జీవిత విశేషాలను నేటి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించు ఉద్దేశ్యంగా గురువారం కమిషనర్ డాక్టర్ వాణి మోహన్, పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ, గొల్లపూడి, విజయవాడ వారి ఆదేశానుసారం నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్చకాస్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వేదాంతం రాజగోపాల్ చక్రవర్తి మాట్లాడుతూ పింగళి వెంకయ్య నేటి యువతకు స్ఫూర్తిదాయకం, ఆదర్శమైనదని కొనియాడారు. లయోలా కాలేజి హిస్టరి లెక్చరర్ మొవ్వ శ్రీనివాస్‌రెడ్డి వెంకయ్య జీవిత విశేషాలను చాలా సునిశితంగా తెలియజేశారు. ప్రముఖ స్వాతంత్ర యోధులు మల్లిఖార్జున శర్మ మాట్లాడుతు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భూమికను పోషించారో వివరించారు. శాసన సభ్యుడు బి రామారావు మాట్లాడుతూ జాతీయ జెండా రూపకర్త మన తెలుగువాడు అయినందున కృష్ణజిల్లావాసి కావటం మన అదృష్టం అని పేర్కొన్నారు. చివరగా వాసన్ ఐ బ్యాంక్ ఫౌండేషన్ తరపున రవి నేత్రదానం యొక్క విశిష్టతను తెలియజేశారు. పురావస్తు శాఖ డిప్యూటి డైరెక్టర్ ఎన్ మల్లిఖార్జున్‌రావు, అసిస్టెంట్ ఆర్ ఫల్గుణరావు, ఎస్ సత్యవతి, డిదీపక్‌జో, బిషప్ అజరయ్యా, మాంటిస్సోరి, సిద్దార్ధవలు పాల్గొన్నారు.

Dr. Sivi Reddy

ఆంధ్రభూమి 6-01-2019

# యువశక్తి భారత్ సొంతం

- ★ విద్యార్థులకు నైపుణ్యం ముఖ్యం
- ★ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ★ ఘనంగా ఆంధ్రా లయోలా కళాశాల వార్షికోత్సవం






ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం, హాజరైన విద్యార్థులు

పటమట, జనవరి 5: ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత్‌లో 65శాతం మంది యువత ఉన్నారని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. నగరంలో శనివారం సాయంత్రం జరిగిన ఆంధ్రా లయోలా కళాశాల 65 వార్షికోత్సవ వేడుకలు, కళాశాల వ్యవస్థాపకులు ఫాదర్ తియోమత్తయాస్ శత జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని వెంకయ్య నాయుడు సూచించారు. విద్యార్థులకు డిగ్రీల కంటే నైపుణ్యం ముఖ్యమన్నారు. ప్రతిఒక్కరూ మాతృమూర్తిని, మాతృభాషను, జన్మభూమిని, గురువును, దేశాన్ని మర్చిపోకూడదని సూచించారు. అయితే నేటి సమాజంలో మాతృభాష కన్నా పరాయిభాష పట్ల మక్కువ చూపుతున్నారన్నారు. మాతృభాష కళ్ల వంటిదైతే, పరాయి భాష కళ్లద్దాల లాంటిదన్నారు. మన పూర్వీకులు పవిత్రమైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను వారసత్వంగా మనకు ఇచ్చారని, కానీ నేటి సమాజం ప్రాశ్చాత్య సంస్కృతి వైపు ఆకర్షితమౌతోందని చెప్పారు. నేటి సినిమాలలో ప్రదర్శిస్తున్న అశ్లీలత పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలు తీసే దర్శకులు, నటించే హీరోలు తమ భార్యాబిడ్డలు, కన్నతల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లతో కలిసి చూసిన తరువాత వారంతా సంతోషంగా థియేటర్ నుంచి బయటకు వస్తే దాన్ని ఉత్తమ చిత్రంగా భావించాలని సూచించారు. కానీ సినిమాలు తీసే దర్శకులు, హీరోల్లో ఎందరు తమ భార్యబిడ్డలతో సినిమాలు చూస్తున్నారని ఉప రాష్ట్రపతి ప్రశ్నించారు. సినిమాల్లో అశ్లీలతను నియంత్రించాలని ఎంతోమంది దర్శకులకు సూచించానని చెప్పారు. మనకు దేవుడు ప్రసాదించిన ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తున్నామని, దీంతో వాతావరణంలో అనేక మార్పులు సంభవించి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. మొక్కల పెంపకం మన జీవితంలో ఒక భాగం కావాలన్నారు. 65 ఏళ్ల క్రితం ఆంధ్రా లయోలా కళాశాల యాజమాన్యం ప్రకృతిని ప్రేమించబట్టే ఈనాడు కళాశాల అంతా పచ్చదనం కప్పినట్టుగా వుందని ఆయన యాజమాన్యంపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రకృతిని ప్రతిఒక్కరూ ప్రేమించాలన్నారు. కొందరు యువత డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కులాల పేరిట వివక్ష పోవాలని పిలుపునిచ్చారు. అంతా భారతీయులమేనని, అందరిలో ప్రవహించేది ఒకే రక్తమేననే సమభావన రావాలన్నారు. ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదని, ఎలా బతికామన్నది ముఖ్యమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎన్ని కోట్లు ఉన్నా ఆరోగ్యం లేనిదే ఎంత సంపాదించినా ఉపయోగం లేదన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవటం అనేది మన చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, అంకుఠిత దీక్ష, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చెప్పారు. అంతకుముందు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కళాశాలలోని వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, సిబ్బందిని పతకాలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రొవిన్షియల్ ఫాదర్ అమల్‌రాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీ కిషోర్, రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సాగయరాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

05.1.2019

ఈనాడు : 5-02-2019

## 15 నుంచి 'రెజొనెన్స్-2కె19' పోటీలు

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్, లయోల కళాశాల భౌతిక శాస్త్ర సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15, 16 తేదీల్లో 'రెజొనెన్స్ - 2కె19' పేరిట విద్యా, వైజ్ఞానిక పోటీలు నిర్వహిస్తున్నామని కన్వీనర్ డాక్టర్ సహాయ బాస్కరన్ తెలిపారు. సోమవారం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 'సెన్సార్లు- భౌతికశాస్త్రం' ఇతి వృత్తంగా ఉష్ణోగ్రత, జీవన, పొగ, వాయు, స్పర్శ, ప్రకృతి వైపరీత్యాలను పసిగట్టి నియంత్రించే సెన్సార్లు... ఉపయోగాలపై వివిధ అంశాల్లో పోటీలుంటాయన్నారు. అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జీవీఆర్, సీహెచ్ శ్రీనివాసు, టి.శ్రీకుమార్, జి.మురళీకృష్ణ, వి.అశోక్‌బాబు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: 05-03-19

## నేటి నుంచి లయోలాలో జాతీయ సెమినార్

**భారతీనగర్, మార్చి 4:** పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలపై ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కాలేజీలో కెమిస్ట్రీ శాఖ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో రెండు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఎం.సంజయరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌లో పలువురు ప్రముఖులు, అధ్యాపకులు, కాలుష్య నియంత్రణ విభాగం చైర్మన్ డాక్టర్ బి.ఎస్.ఎస్.ప్రసాద్, హాజరై ప్రసంగిస్తారని చెప్పారు.

ఆంధ్రజ్యోతి : 06.03.19

## పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత

### ఫాదర్ కిషోర్



జ్యోతి వెలిగిస్తున్న అతిథులు

**భారతీనగర్, మార్చి 5:** పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యతని లయోల కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ జేపీపీ కిషోర్ అన్నారు. ఆంధ్ర లయోలా కాలేజీ రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైనది. ఆయన మాట్లాడుతూ చెట్లను నాటడం, నీటిని పొదుపుగా చేయడం, మాతృభూమిని గౌరవించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ చీఫ్ ఇంజనీర్ డాక్టర్ బి.మధుసూదనరావు మాట్లాడుతున్న పరిశ్రమలు, ఆటోమొబైల్స్, పురుగుమందుల వాడకంతో కాలుష్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ సుబ్రహ్మణ్యం, కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ ఎం.సగాయరాజ్ పర్యావరణంపై విద్యార్థులకు వివరించారు. హరిత పర్యావరణానికి వాడే పదార్థాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ కాలేజీల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

INDIAN EXPRESS 06-01-2019



# V-P releases stamp on Father Mathias

**EXPRESS NEWS SERVICE**
@ Vijayawada

VICE-President of India M Venkaiah Naidu released a postal cover and a book on Andhra Loyola College's founder principal Rev Father Theo Mathias on the occasion of his birth centenary of and 65th anniversary in Vijayawada on Saturday.

"Father Mathias was a disciplined and dedicated man. He was instrumental in bringing Loyola College to AP from Chennai and named it as Andhra Loyola College," he said.

He further said 65 per cent of the Indian population is below 35 years of age, which shows a clear sign of development. "One can be empowered only through education. I was happy to note that 75 per cent of awardees of this college were girls," he added.

He advised the youngsters to come back to their own country after being abroad either for jobs or education.

HANS INDIA

06-01-2019

# India will become world's 3rd largest economic force: V-P

OUR BUREAU

Vijayawada: Vice-President of India M Venkaiah Naidu said that India would become world's third largest economic force soon. Addressing the students at Andhra Loyola College's 65th annual day celebrations and birth centenary celebrations of Rev Fr Theo Mathias at the college grounds here on Saturday, he said there is no need for students to go to foreign countries. The students could know the country's progress in various economic forums, he said and suggested that the students should come back after earning money even if they go abroad. He said that everybody should feel that the nation is first.



Vice-President M Venkaiah Naidu releasing the postal cover on occasion of birth centenary celebrations of Fr.Theo Mathias, founder principal of Andhra Loyola College, in Vijayawada on Saturday- The Hans Photo Y Vinay Kumar

The Vice-President also said that the heritage and culture is important though a number of Gods and religions are here. The students should know the greatness of the culture, heritage and history of forefathers. The secularism is important, he said and added that we should not follow caste, region and religion.

He said that unfortunately the quality is declining in all the sectors. The violence and unrest has been increasing. But all could be happy with peace only, he averred. The education system should be redesigned, he said and added that the better future could get with values and culture.

Stating that discipline and punctuality are important, he said that he reached the second top constitutional head position with hard work and dedication. Several people of Andhra and country are playing dominating role in various sectors across the globe with similar efforts, he said and asked the students to enhance their skills.

He suggested the students do not spend more time for mobiles and should focus on innovations. Stating that the cinemas and social media are dominating the youth, he asked the film makers to make movies so that family members can watch them.

He released the book on founder principal of Andhra Loyola College Rev Fr Theo Mathias. He praised his services for establishing the great educational institution in the city after the State bifurcation from Madras. He also presented awards to students who excelled in their classes and lecturers.

Rev. Fr Amalaraj, president of Andhra Loyola College Society, principal Rev. Fr. GAP Kishore, vice-president Balashowry, correspondent Fr Sahayaraj were also present.

THE HINDU 06-01-2019

# Venkaiah seeks moral teachings for students

## 'Education in India must be redesigned'

STAFF REPORTER
VIJAYAWADA

Stressing the need for the inculcation of moral values and ethics in the country's education system, Vice-President M. Venkaiah Naidu said it is high time the past system is revisited. Mr. Venkaiah Naidu was addressing a gathering of students at the celebrations of the birth centenary of Andhra Loyola College's founder principal Rev. Fr. Theo Mathias, SJ, and the 65th College Day here on Saturday.

Recalling that he had attended moral science, crafts, gardening and other vocational classes during his schooling, Mr. Naidu said: "Education system in India should be redesigned. I feel there is a need to revisit the past system. I also suggested to the Minister for Human Resources Development that we must bring in values and ethics into our education system."



Vice-President M. Venkaiah Naidu in Vijayawada on Saturday. ▪CH. VIJAYA BHASKAR

"Students should be told the essence of the Ramayana, the Mahabharata, the Bible, the Koran and stories of sacrifices," he said. Mr. Naidu also condemned discrimination on the lines of caste, community and gender in the country.

THE PIONEER

# Loyola College founder principal remembered

PNS ■ VIJAYAWADA

Vice-President M Venkaiah Naidu complimented Rev Fr Theo Mathias, the founder principal of Andhra Loyola College (ALC), for developing it into a distinguished institution of higher learning. He participated in the 65th annual celebrations and 100th birth anniversary celebrations of Andhra Loyola College here on Saturday.

Speaking to the media here on Saturday, he said that every student should remember hard work and commitment of Theo Mathias and he had achieved a lot at an early age. "Youth are the great asset of our nation and they should enhance their skills and use them to face the challenges in life. Education is the nation's power and it is for empowerment, so every child should get educated. Indians are at the top level in many fields and everyone should remember the heritage and culture of our nation. The only way to stop the crimes, which are happening in society, is to remember our nation's tradition and culture," he said. Students, faculty and others participated in the programme.



Vice-President M Venkaiah Naidu paying floral tributes to Rev Fr Theo Mathias, the founder principal of Andhra Loyola College, in Vijayawada on Saturday

ఈనాడు 6-01-2019



# క్రమశిక్షణతో కూడిన విద్యా సంస్థ లయోలా



ఫాదర్ థియో మత్తయాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకయ్యనాయుడు

## ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**ఈనాడు, విజయవాడ:** విజయవాడ నగరంలో ఆరు దశాబ్దాలుగా క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించే కేంద్రంగా ఆంధ్ర లయోలా కళాశాల ప్రస్థానం కొనసాగిస్తోందని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల మొదటి ప్రిన్సిపాల్ ఫాదర్ థియో మత్తయాస్ శతజయంతి సభ, 65వ వార్షికోత్సవాన్ని నగరంలోని కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. లయోలా కళాశాల భవిష్యత్తులోనూ ఇలాగే విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉండాలని, విద్యార్థులు సైతం క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. లయోలా సొసైటీ అధ్యక్షులు ఫాదర్ అమల్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ జి.ఎ.పి.కిషోర్‌లు మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థల గురించి వివరించారు. అనంతరం.. కళాశాలకు చెందిన ప్రతిభ చూపిన విద్యార్థులు, గురువులకు పురస్కారాలను ఉపరాష్ట్రపతి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడిని శాలువా కప్పి, జ్ఞాపికతో కళాశాల ప్రతినిధులు సత్కరించారు.



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు




ఆంధ్ర లయోలా కళాశాల మొదటి ప్రిన్సిపల్ ఫాదర్ థియో మత్తయాస్ శతజయంతి సభ, 65వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో ఆయన పేరుతో పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. చిత్రంలో కళాశాల ప్రతినిధులు 27లో

6.1.2019 ఈనాడు

విశాలాంధ్ర 06-01-2019

# యువత అద్భుతాలు సృష్టించాలి

## ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**విశాలాంధ్ర బ్యూరో - అమరావతి:** దేశ యువత సన్మార్గంలో నడిచి అద్భుతాలు సృష్టించాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. విజయవాడ ఆంధ్రా లయోల కళాశాలలో కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ థియో మత్తయాస్ శత జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దీంతోపాటు కళాశాల 65వ వార్షికోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ దేశంలో యువశక్తికి కొదవలేదన్నారు. యువత తమశక్తిని తెలుసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆధునిక విజ్ఞానాన్ని అభివృద్ధికే ఉపయోగించాలని, విధ్వంసానికి ఉపయోగించవద్దని హితవు పలికారు. జీవితంలో ఎంత ఉన్నత స్థానానికి వెళ్లినప్పటికీ కన్నతల్లినీ, జన్మభూమినీ, మాతృభాషను, గురువులను మర్చిపోవద్దన్నారు. ఇతర దేశాల్లో స్థిరపడిన విద్యార్థులు దేశాభివృద్ధికి తమవంతు సాయం అందించాలని పిలుపునిచ్చారు. కుల, మత విభేదాలు లేకుండా అందరూ ఐక్యంగా ఉండి దేశ సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని కోరారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. లయోల కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ థియో మత్తయాస్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎంతో ఉన్నత ఆశయంతో ఆయన స్థాపించిన కళాశాల వర్ధిల్లుతుందని ఆకాంక్షించారు. అనంతరం ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఆంధ్రా లయోల కళాశాల సొసైటీ అధ్యక్షులు అమలరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎ.పి.కిషోర్, రెక్టార్ బాలశౌరి, కరస్పాండెంట్ సాగయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అద్భుతాలు సృష్టించాలి : ఉపరాష్ట్రపతి



- వార్త మెయిన్‌లో..

ప్రజాశక్తి 06-01-2019

# 'లయోలా' కృషి ప్రశంసనీయం

**ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**ఘనంగా లయోలా కళాశాల వార్షికోత్సవ వేడుకలు**

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

సమాజంలోని యువతకు దిశా నిర్దేశం చేయడంలో లయోలా లాంటి ప్రముఖ విద్యా సంస్థల కృషి ప్రశంసనీయమని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల 65వ వార్షికోత్సవం, కళాశాల ప్రథమ ప్రిన్సిపల్ రెవరెంట్ ఫాదర్ తియో మత్తయాస్ ఎస్‌జె శత జయంతి కార్యక్రమం శనివారం సాయంత్రం కళాశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకయ్య నాయుడు కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.




ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం



నృత్యం చేస్తున్న విద్యార్థినిలు




అనంతరం రెవరెంట్ ఫాదర్ తియో మత్తయాస్ చిత్రపటానికి పూలను సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మన దేశం గర్వించదగిన ముద్దుబిడ్డ రెవరెంట్ ఫాదర్ తియో మత్తయాస్ అన్నారు. చెన్నయ్‌లో ఉన్న లయోలా కళాశాలను తెలుగుగడ్డకు తీసుకువచ్చి లయోలాకు ముందు ఆంధ్రా పదాన్ని చేర్చిన వ్యక్తి ఫాదర్ తియో మత్తయాస్ అన్నారు. చరిత్రలో లయోలా కళాశాలకు ఒక ప్రత్యేకతను తీసుకువచ్చిన వ్యక్తిగా నిలిపోయరన్నారు. 1954 ఏప్రియల్ నెలలో విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాల వ్యవస్థాపక ఆచార్యులుగా నియుక్తులయ్యారన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలను అన్ని విధాలుగా నిజమైన జేసుసభ కళాశాలగా తీర్చిదిద్దారన్నారు. రాష్ట్రానికి చెందిన ఎంతో మంది ప్రముఖులు ఆంధ్రా లయోలా కళాశాలలో చదివి నేడు దేశంలో, విదేశాలలో కూడా ప్రముఖస్థానాలలో వెలుగొందుతున్నారన్నారు. తెలుగు నేలపై ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమైనవన్నారు. యువత ముఖ్యంగా ఐదు విషయాలైన అమ్మ, జన్మభూమి, మాతృభాష, మదర్‌ల్యాండ్, గురువును మరచిపోవద్దన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల 65వ వార్షికోత్సవం, కళాశాల ప్రథమ ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ తియో మత్తయాస్ ఎస్‌జె శత జయంతి కార్యక్రమానికి ఎ.ఎల్.సి. సొసైటీ ప్రెసిడెంట్ అమల్‌రాజ్, ప్రిన్సిపల్ జి.ఎ.పి.కిషోర్, రెక్టర్ బాలశౌరి, కరస్పాండెంట్ సహాయరాజ్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి 06-01-2019

# గజ్జె ఘల్లు.. గుండె ఝల్లు





నాట్యం చేస్తున్న విద్యార్థినులు

గుణదల: రోజంతా పుస్తకాలతో కుస్తీ పట్టే వారంతా ఇవాళ చిన్న పిల్లలయ్యారు. కాలికి గజ్జె కట్టారు.. వేదికపైకి ఎక్కి తమకు అబ్బిన నాట్యాన్ని అత్యద్భుతంగా.. శ్రుతిలయలకు అనుగుణంగా ప్రదర్శించి అందరి చేతా శభాష్ అనిపించుకున్నారు. ఆంధ్ర లయోల కళాశాల 65వ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఇందులో విద్యార్థినులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కాంశాలు ముఖ్యఅతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడిని సైతం అబ్బురపరిచాయి. ఇంకొంత మంది ప్రతిభా విద్యార్థులకు ఉపరాష్ట్రపతి స్వయంగా మెమెంటోలతో సత్కరించారు. విద్యతో పాటు సామాజిక అంశాలను కూడా అవలోకం చేసుకుని సంఘ సంస్కర్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఆయన ప్రసంగంలో విజయవాడ బాబాయ్ హోటల్‌ను ప్రస్తావించారు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన వంటకాలు, రుచులపై ఆకట్టుకునే ప్రసంగం చేశారు. విజయవాడ బాబాయ్ హోటల్‌లో ఇడ్లీ, గుంటూరు గోంగూర, నెల్లూర చేపల పులుసు ఎంతో రుచిగా ఉంటాయని, వీటికి పోటీ లేదన్నారు. తనకు ఆంధ్ర వంటకాలంటే వల్లమాలిన అభిమానమని పేర్కొన్నారు.







హాజరైన విద్యార్థులు

ఆంధ్రప్రభ 06-01-2019



# క్రమశిక్షణకు మారుపేరు ఆంధ్ర లయోలా



రెవ ఫాదర్ థియో మత్తయాస్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



సాంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



గుణదల, జనవరి 5 (ప్రభ న్యూస్) : ఆంధ్ర లయోలా కళాశాల క్రమశిక్షణకు మారుపేరుగా పేరు గాంచిందని భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల 65వ వార్షికోత్సవ వేడుకలు, కళాశాల వ్యవస్థాపక ప్రాచార్యులు రెవ. ఫాదర్ థియో మత్తయాస్ శతజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రెవ. ఫాదర్ థియో మత్తయాస్ జీవన శైలి అందరికీ ఆదర్శమని, ఆయన బాటలో అందరూ నడవాలని ఆయన సూచించారు. క్రమశిక్షణకు పెట్టింది పేరు ఆంధ్రా లయోలా కళాశాల అని, ఈ పేరును నిలపెట్టడం విద్యార్థులందరి బాద్యతన్నారు. వి ద్య సాధికారతకు మూలమని, జ్ఞానాభివృద్ధికి మార్గమని తెలుపుతూ వసుధైక కుటుంబమైన భారత దేశ ఖ్యాతిని కొనసాగించాల న్నారు. కన్న తల్లి దండ్రులను జన్మభూమి మాతృభాషను గురువులను ఎప్పటికీ మరిచిపోకూడదని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యలో అత్యున్నత ప్రతిభ చూపించిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. 25 సంవత్సరముల అనుభవం పూర్తి చేసుకున్న కళాశాల అధ్యాపకులను సన్మానించారు. కళాశాల ప్రొవెన్షియల్ రెవ. ఫాదర్ అమల్ రాజ్, రెక్టర్ రెవ. ఫాదర్ బాలశౌరి, కారస్పాండెంట్ రెవ. ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ రెవ. ఫాదర్ జి. ఎపి కిషోర్ తదితరులు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ఘనంగా సత్కరించారు. తొలుత కళాశాల జేసు సభ్యులు ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలుకగా నాలుగు దళాల ఎన్ సిసి విద్యార్థులు గౌరవ వందనాని సమర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ రెవ. ఫాదర్ జిఎపి కిషోర్ కళాశాల వార్షిక నివేదికను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జేసుసభ సభ్యులు, సిస్టర్స్, కళాశాల పూర్వ విద్యార్థులు, అద్యాపకులు, పిజి, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్ర జ్యోతి 06-01-2019

# విద్యలో బ్రిటీష్ మూలాలు వదిలేద్దాం!

- టెస్టులు, మందులు తగ్గించండి
- వైద్య సేవల ధరలను అదుపు చేయండి
- రాంకోసా గోల్డెన్ జూబ్లీ వేడుకలో.. వైద్యులకు ఉపరాష్ట్రపతి పిలుపు



పోస్టల్ కవర్ విడుదల చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య

కాకినాడ/విజయవాడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): దేశంలోని ప్రస్తుత విద్యా విధానంలో బ్రిటీష్ మూలాలను వదిలించుకోవాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. భారతీయతతో కూడిన విద్యావిధానాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అదేసమయంలో డాక్టర్లు కేవలం వైద్యానికే పరిమితం కాకుండా రోగాల నివారణపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలని కోరారు. వైద్యం ఖరీదైన నేపథ్యంలో ఆమోదయోగ్యమైన ధరలు నిర్ణయించి, సామాన్యుడికి కూడా కార్పొరేట్ వైద్యం అందేలా చూడాలని, అవసరంలేని టెస్టులు రాయడం ఆపాలని డాక్టర్లకు సూచించారు. శనివారం కాకినాడ రాంకోసా(రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) గోల్డెన్ జూబ్లీ, రాంకానా(రంగరాయ ఓల్డ్ స్టూడెంట్స్ ఆఫ్ కెనడా అసోసియేషన్) ఉత్సవాలకు వెంకయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధిక ఒత్తిడితో 42% మంది యువతీ యువకులు మానసిక రోగాల బారినపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, ఉపాధి కోసం విదేశాలకు పోనక్కర్లేదని, ఇప్పుడు అన్నీ భారత్‌లో లభ్యమవుతున్నాయని రాంకోసా, రాంకానా సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం చినరాజప్ప, మాజీ ఎంపీ రంగరాయన్, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు, దేశవిదేశాల నుంచి రంగరాయ మెడికల్ కాలేజీ తొలి బ్యాచ్ మొదలు ఇప్పటితరం వరకు వేలాది మంది డాక్టర్లు హాజరయ్యారు. కాగా, విజయవాడలో శనివారం జరిగిన ఆంధ్ర లయోలా కళాశాల వ్యవస్థాపకుడు ధియో మాథియాస్ జయంతి వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు.. కన్నతల్లిని, జన్మభూమిని మరవొద్దని విద్యార్థులకు సూచించారు.







విద్యార్థి కళ్యాణ్ తేజకు బంగారు పతకం అందిస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హాజరైన విద్యార్థులు

# నైతిక విలువలు నేర్పే విద్యా విధానం అవసరం

- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

విజయవాడ (పటమట), జనవరి 5 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, నైతిక విలువలను నేర్పించే విద్యా విధానం ఉండాలని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల వ్యవస్థాపకుడు ధియో మాధియాస్ జయంతి కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన తెలుగు, ఇంగ్లిషు, హిందీ భాషల్లో అనర్గళంగా దాదాపు గంటకుపైగా ప్రసంగించి యువతను ఆకట్టుకున్నారు. ప్రపంచం వేగంగా ముందుకు వెళ్తుందన్నారు. ఈ నేపథ్యంలో యువత తెలివి తేటలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాతృభాషలో మాట్లాడటం, గురువులను గౌరవించడం వంటి సంప్రదాయాలను పాటించాలని తాను ప్రతి ఒక్కరికి సూచిస్తున్నానన్నారు. సభ్యత సంస్కారాన్ని దృష్టిలో ఉంచుకుని సినిమాలు రూపొందించాలన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమా వీక్షించి తిరిగి సంతోషంగా ఇంటికి వెళ్లే విధంగా సినిమాలు తీయాలని సూచించారు. డ్రగ్స్ వల్ల యువత పెడదారిలో పయనిస్తుందన్నారు. పాశ్చాత్య వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్న యువతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు విద్యలో రాణించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబ వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. చదువులో ప్రతిభ కనబర్చిన వారికి బంగారు పతకాలు అందజేశారు.



ప్రసంగిస్తున్న వెంకయ్య నాయుడు

**బంగారు పతకాలు అందుకున్న వారు వీరే!**

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కె.విజ్ఞ, ఎస్.యువశ్రీ, పి.ప్రమీల, ఎ.అఖిల, ఎస్.మానసలకు, సబ్జెక్టుల వారీగా అత్యధిక మార్కులు సాధించిన ఎ.కళ్యాణ్ తేజ, ఎం.పావని పార్వతి, ఎల్.యోషిని, ఎస్.రమ్య నాగసాయి, ఆర్.జయలక్ష్మి, బి.బాలవినయ్, అనగాని భవానీలకు పతకాలు అందజేశారు. 25 సంవత్సరాలు సుదీర్ఘంగా కళాశాలలో పనిచేసినందుకు అధ్యాపకులు ఫ్రాన్సిస్ జేవియర్ (కామర్స్), డి.ప్రవీణ్ (ఇంగ్లిషు), ఆర్.విజయ కుమార్ (ఇంగ్లిషు), వి.గోపాల రెడ్డి (తెలుగు), సిబ్బంది సిహెచ్.థామస్ (రికార్డు అసిస్టెంట్), రంగారావు (అటెండర్), కె.రాఘవేంద్ర రావు (అటెండర్), ఎన్.నాగేశ్వరరావు (అటెండర్)లకు సిల్వర్ పతకాలు అందజేశారు. ఆంధ్రా లయోల కళాశాల సొసైటీ ప్రెసిడెంట్ అమలరాజ్, ఉపాధ్యక్షుడు బాలశౌరి, ప్రిన్సిపాల్ జి.ఎ.పి.కిషోర్, కరస్పాండెంట్ సగయరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

DECCAN CHRONICLE

06-01-2019

SOLID | FOUNDATION ■ **Venkaiah, postal department honour ALC founder**

# V-P: No place for violence in India

**DC CORRESPONDENT**
VIJAYAWADA, JAN. 5

Vice-President M. Venkaiah Naidu on Saturday asked students to acquire good knowledge and protect India's tradition and culture that has brought universal recognition to our country.

Speaking after inaugurating the 65th College Day of the Andhra Loyola College in Vijayawada, Mr Venkaiah Naidu said that there was no place for violence in the country. He said that everyone should believe that they belong to one caste and one religion.

Earlier, the Vice-President paid floral tributes to an image of Rev Fr. Theo. Mathias, SJ, founder-principal of the Andhra Loyola College.

The Vice-President said that the youth should concentrate on the latest inventions that are useful for the masses. He said that sexual content must be decreased in movies.



Vice-President M Venkaiah Naidu, Rev. Fr. Amalaraj and others release souvenirs during the 65th College Day celebrations of the Andhra Loyola College in Vijayawada on Saturday.

He asked students to develop character with hard work, confidence and discipline.

Meanwhile, a special postal cover on Rev Fr. Theo. Mathias, SJ, founder-principal of Andhra Loyola College, was released on Saturday, to coincide with this birth centenary. Col. M. Eleesha, Postmaster General, Vijayawada Region, did the honours.

Addressing the gathering, Col. Eleesha said that it was an honour for him to be part of a prestigious event. He reminded that many of the students of the college had achieve immense success in life and had reached high positions professionally. "The college has given the nation sincere political leaders and many great personalities. A large number of people serving in Indian Administrative Services, IPS etc are alumni of the college," Col. Eleesha said.

Dr Abhijit Ichake Dilip Rao, Senior Superintendent of Post Offices, Kanaka Ratna Rao, senior post master, and others were present.

ఈనాడు: 06.02.2019

## లయోలాలో 'మ్యాథ్‌మేట్స్-2కె19' పోటీలు



మ్యాథమేట్స్ మ్యాగ్జైన్ విడుదల చేస్తున్న రెక్స్ ఏంజిలో, ఫ్రెడ్రిక్ తదితరులు

**భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల పీజీ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'మ్యాథ్ మేట్స్-2కె19' పోటీలు మంగళవారం జరిగాయి. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, చిత్రలేఖనం, పోస్టర్, ఐడియాలజీ పోటీలను నిర్వహించారు. మ్యాగ్జైన్‌ను విడుదల చేశారు. అతిథులుగా ఫ్రెడ్రిక్, కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. పీజీ గణిత శాస్త్ర విభాగాధిపతి అంకమరావు, డిగ్రీ విభాగాధిపతి చెంచుబాబు పాల్గొన్నారు.

ఈనాడు 06-03-2019

# కలుషిత పదార్థాలతోనే పర్యావరణ ముప్పు




**మాట్లాడుతున్న ఏపీ పీసీబీ అధికారి మధుసూదనరావు, తదితరులు**

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** రసాయనాల తయారీలో ఉద్భవించే కలుషిత పదార్థాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త అధికారి డాక్టర్ బి.మధుసూదనరావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగం, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో 'హరిత పర్యావరణానికి ఉద్భవించే పదార్థాలు' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హాజరైన మధుసూదనరావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యానికి పరిశ్రమలు, రవాణా రంగం, పురుగుల మందుల వినియోగంతో పాటు జనాభా పెరుగుదల ముఖ్య కారకాలన్నారు. రసాయన పదార్థాల తయారీని సక్రమంగా చేపట్టకపోవడంతో వచ్చే నిరుపయోగ రసాయనాలతోనే మానవాళికి ముప్పు వాటిల్లుతోందని హెచ్చరించారు. ఐఐటీ హైదరాబాద్ ఆచార్యులు డాక్టర్ సీహెచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాగి వస్తువులను యాంటీ బ్యాక్టీరియల్‌గా ఉపయోగించవచ్చని చెప్పారు. అడ్వాన్స్ ఆక్సైడ్ విధానాన్ని వివరించారు. ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్‌లు ప్రకృతిని పరిరక్షిస్తే అది మనల్ని కాపాడుతుందని సూచించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు రెండు రోజుల జాతీయ సదస్సు వివరాలను వెల్లడించారు. వివిధ రాష్ట్రాల నుంచి కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు. డాక్టర్ జీ.వి.రమణ, రాజు, అనీల పర్యవేక్షించారు.

06.03.2019 : HANS INDIA

# Need to protect environment stressed



A souvenir being released at the seminar

HANS NEWS SERVICE

**Vijayawada:** A two-day national seminar on 'Emerging materials for green environment', organised by the department of chemistry of Andhra Loyola College commenced here on Tuesday.

The seminar is sponsored by UGC–APPC Board. The chief guest of the programme was V Madhusudhan Rao and the guest of honour was Dr Ch Subramanyam, professor from Hyderabad.

Addressing the gathering, Madhusudan Rao said that there is a need to safeguard the environment without sacrificing the productivity. He dwelt on four issues which cause pollution: industries, automobiles, excessive use of pesticides and atmospheric pollution.

College principal Rev Fr GAP Kishore in his message said that environmental pollution can be brought under control by planting more number of trees, by saving water, respect towards the mother land and caring for our common world.

Vice-principal Fr S Melchior, correspondent M Sagayaraj, Dr Y Hanumantha Rao (HoD), GV Ramana, KTSS Raju, P Anila, I Gayatri, students and others were present.

ఈనాడు : 07.03.19

## బయోటెక్నాలజీతో పర్యావరణ పరిరక్షణ



పరిశోధన పత్రాల సంపుటిని విడుదల చేస్తున్న అతిథులు

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాల బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో యూజీసీ సహకారంతో 'ఎమర్జింగ్ బయోటెక్నాలాజికల్ టెక్నిక్స్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ సస్టైన్‌బిలిటీ' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేవిఎల్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగాధిపతి శ్రీనివాసులు విచ్చేసి మాట్లాడుతూ పర్యావరణానికి జరుగుతున్న ముప్పును నుంచి రక్షించాలంటే బయోటెక్నాలజీ రంగం ద్వారానే సాధ్యపడుతుందన్నారు. భవిష్యత్తు అంతా బయోటెక్నాలజీ రంగంపైనే ఆధారపడి ఉంటుందని, ఆదిశగా విద్యార్థులు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులు వ్యవహరించాల్సిన బాధ్యతలను ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్ వివరించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ జె.నవీనా లావణ్యలత బయో రెమిడియేషన్ పద్ధతి ద్వారా భారజలాన్ని శుద్ధిచేయడం అంశంపై మాట్లాడారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి విచ్చేసిన డాక్టర్ కె.కస్తూరి బయోసెన్సార్లను విపులీకరించారు. అనంతరం వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులకు ఓరల్, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించారు. సదస్సును బయోటెక్నాలజీ విభాగాధిపతి వి.కవిత పర్యవేక్షించగా, శ్రీలక్ష్మి, ఎ.అన్నె విలియమ్స్, మల్లికలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి : 07.03.19

# పరిశోధనల పట్ల ఆసక్తి చూపాలి

### లయోలాలో పర్యావరణంపై జాతీయ సదస్సు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ**

విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని కృష్ణా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మండవ వి.బసవేశ్వరరావు అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యుజిసి - ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా సంస్థ సహకారంతో 'ఎమర్జెన్సీ మేటీరియల్స్ ఫర్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్' అనే అంశంపై బుధవారం జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న బసవేశ్వరరావు హరిత రసాయన శాస్త్ర పద్ధతులలో కర్బన పదార్థాల తయారీ, ఆవశ్యకతను వివరించారు. జనెన్‌టియు హైదరాబాద్ నానోటెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నానో పదార్థాలు నమూనా, వాటిని ఉపయోగించి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తెలుసుకోవడం, బయోసెన్సార్స్‌లో నానో పదార్థాల పాత్ర గురించి తెలియచేశారు. ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ మనోరమ వి.సుంకర మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నానో పదార్థాలను పరిశోధన, వైద్య రంగాలలోనే కాకుండా వివిధ రకాల పరిశ్రమలలోనూ, వర్తక, వ్యాపార రంగాలలో విరివిగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ యం.సగాయరాజ్ అధ్యక్షత వహించగా, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వై.హనుమంతరావు, డాక్టర్ జి.వి. రమణ, డాక్టర్ పి.అనీల తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ : 07.03.19

## విద్యార్థులు పరిశోధన పట్ల ఆసక్తి కనబరచాలి



అధ్యాపకులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రొ.మనోరమ

గుణదల, మార్చి 6(ప్రభ న్యూస్) : విద్యార్థులు పరిశోదన పట్ల శ్రద్ధ చూపాలని సిఎస్ ఐ ఆర్ చీఫ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ మనోరమ వి. సుంకర అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల రసాయన శాస్త్రం విభాగం వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ సంస్థ సహకారంతో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సెమినార్ బుధవారం ముగిసింది. ఈ సదస్సులో పాల్గొన్న మనోరమ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నానో పదార్థాలను పరిశోదన, వైద్య రంగాలలోనే కాకుండా వివిధ రకాల పరిశ్రమలోను వర్తక, వ్యాపార రంగాలలో విరివిగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. కృష్ణా యూనివర్శిటీ ప్రొ. మండవ వి. బసవేశ్వరరావు మాట్లాడుతూ హరితరసాయన శాస్త్ర పద్ధతులతో కర్బన పదార్థాల తయారీ, ఆవశ్యకతను వివరించారు. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డా. యమ్. సగాయరాజ్ పర్యావరణ పరిరక్షణ గురించి ఆయన వివరించారు. అనంతరం రసాయన శాస్త్ర విభాగాధిపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. వై. హనుమంతరావు పాల్గొని అధ్యాపకులకు సర్టిఫికెట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో డా. జివి. రమణ, డా. పి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర : 07.03.19

## కంప్యూటర్ వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - విజయవాడ(పటమట) : లయోలా ఇంజినీరింగ్ కాలేజీ ఐటీ విభాగం ఆధ్వర్యాన బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని వివేకానంద సెంటినరీ హైస్కూల్ విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాముఖ్యత, అప్లికేషన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయోలా ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విభాగం విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్స్ పరిజ్ఞానం తప్పనిసరని, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఆరోగ్యం, విద్య, వినోదం, రవాణా, వ్యవసాయం, వ్యాపారం, పరిశ్రమలు, ఈ-గవర్నమెంట్, ఆన్‌లైన్ షాపింగ్, ఆన్‌లైన్ లావాదేవీలు, ఆన్‌లైన్‌లో విద్య తదితర అంశాల్లో ఇంటర్నెట్, కంప్యూటర్ వినియోగం గురించి వివరించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఉన్న ఉపాధి అవకాశాల గురించి తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో వివేకానంద సెంటినరీ హైస్కూల్ హెచ్‌ఎం జీవీ రమణారావు, లయోలా ఇంజినీరింగ్ కళాశాల ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

* THE HANS INDIA : 07.12.2018

# Electronics workshop concludes



Students participating in workshop

2018-2019

**OUR BUREAU**

Vijayawada: A four-day workshop on 'Electronics Components and Sensors' was concluded here on Thursday. The workshop was organised by the department of Electronics, Andhra Loyola College which stated on December 3 on the college premises. The topics covered at the workshop were basic electronic components and their applications, sensors based applications developing, according to the Electronics HoD Balaji Bhanu.

He said that the workshop was conducted by 'Tech Team Solutions', Visakhapatnam. The company CEO N Venkata Reddy and his team of engineers interacted with the students. About 110 students of first B Sc electronics participated in the hands on training programme and could gain knowledge on the basic electronic applications developing.

Balaji said that the workshop was inaugurated by college principal Rev Fr Dr GAP Kishore and the vice-principal Rev Fr S Milchieor and the electronics faculty members L Ekambaram, PVS Sairam, A Kantha Rao, N Lakshmikanth, Ch Praveenbabu and B Sruthi actively participated in the four-day workshop.

He said that the students felt that this workshop was very helpful to them to acquire practical knowledge on electronics and its applications in day-to-day life.

* ఆంధ్రజ్యోతి : 07-12-2018 *

# ముగిసిన అవగాహన సదస్సు



కొత్త ఆటోనగర్: లయోలా కళాశాలలో డిగ్రీ ఎలక్ట్రానిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ అండ్ సెన్సార్‌పై అవగాహన కల్పించడానికి మూడు రోజులుగా జరుగుతున్న సదస్సు గురువారం ముగిసింది. విశాఖపట్నానికి చెందిన టెక్ టీం సొల్యూసన్ సీఈవో ఎన్.వెంకట్‌రెడ్డి, బృందం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. 110 మంది విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 07 December 2018
https://epaper.andhrajyothy.com/c/34656349

ఆంధ్రజ్యోతి 2018-2019

2

ఈనాడు : 08.02.2019

# 'మానూస్ 2కె19' పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు ముత్యాలరావు, వెంకట్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోలా కళాశాల బీబీఏ విభాగం ఆధ్వర్యంలో మానూస్-2కె19 పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా వాణిజ్య పన్నుల విభాగం సహాయ కమిషనర్ ముత్యాలరావు, వేదాస్ మినరల్ వాటర్ సీఈవో వెంకట్ వీరమాచినేని విచ్చేసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే క్రమంలో వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, విభాగాధిపతి ఉమా కుమారిలు పాల్గొని పోటీల వివరాలను వెల్లడించారు. బిజినెస్ క్విజ్, వ్యాపార ప్రణాళిక, ప్రోడక్ట్ లాంచింగ్, హెచ్ ఆర్, స్టాక్‌మార్కెట్ అంశాల్లో పోటీలు జరిగాయి. సుమారు 20 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం తుది పోటీలు జరిపి బహుమతులు అందజేస్తామని శ్రవణ్‌కుమార్, రమ్యలు తెలిపారు.

ఈనాడు: 08-03-19

# చెట్ల పెంపకంతోనే పర్యావరణ సంరక్షణ

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** పర్యావరణానికి హాని కలిగించే గ్రీన్‌హౌస్ వాయువులతో విపత్తులు సంభవించే ప్రమాదం ఉందని, దీని నుంచి మానవాళి బయటపడేందుకు అధిక మోతాదులో మొక్కలు నాటి, సంరక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి జోనల్ ఈఈ కె. రమేష్ అన్నారు. ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సులో గురువారం ఆయన కీలకోపన్యాసం చేశారు. అధిక శాతం విడుదలయ్యే కార్బన్, మీథేన్, ఫ్లోరో కార్బన్లతో ముప్పు వాటిల్లుతోందని, వాతావరణంలో అధికంగా 56 శాతం కార్బన్ డై ఆక్సైడ్ విడుదల కారణంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయని, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని చెప్పారు. దీని నుంచి బయట పడేందుకు ఎక్కువగా మొక్కలు నాటాలని, ఆకులు మందంగా ఉండే టేకు చెట్ల పెంపకాలతో పర్యావరణాన్ని కొంత మేర కాపాడవచ్చని పేర్కొన్నారు. ఎకరా విస్తీర్ణంలో మొక్కలు పెంచే విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆచార్యులు కె.నాగరాజు మాట్లాడుతూ భవన నిర్మాణాల్లో అధిక మోతాదులో సామగ్రి వినియోగంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. గ్రీన్ బిల్డింగ్స్ కట్టడాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సూచించారు. సమాజహిత శ్రేయస్సు మేరకే వృక్షశాస్త్ర విభాగం పలు కార్యక్రమాలను చేపడుతోందని కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ్‌రాజ్ అన్నారు. భారతీయ సంప్రదాయ ఔషధాలతోనే వ్యాధుల రుగ్మతలను తరిమికొట్టవచ్చని, ఔషధ మొక్కల సాగును విద్యార్థులు చేపట్టాలని వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో అన్నారు. డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, ఇంటర్ వైస్ ప్రిన్సిపల్ విక్టరీ ఇమ్మాన్యుయేల్, వృక్షశాస్త్ర విభాగాధిపతి రోజ్‌మేరీ, గుంటూరు ఏసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.అనిత తదితరులు పాల్గొన్నారు.



పత్రసమర్పణ సంపుటి సీడీని విడుదల చేస్తున్న అతిథులు

# లయోలాలో ముగిసిన బేసిక్ ఎలక్ట్రానిక్స్ శిక్షణ

* ప్రజాశక్తి 08.12.2018 *

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ ఆంధ్రా లొయోల కళాశాలలో డిగ్రీ ఎలక్ట్రానిక్స్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గత నాలుగు రోజుల పాటు "బేసిక్స్ ఆఫ్ ఎలెక్ట్రానిక్ కంపోనెంట్స్ అండ్ సెన్సార్స్" పై అవగాహన కలిగించేలా వర్క్‌షాపు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్‌జిఎపి కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం కి చెందిన "టెక్ టీం సొల్యూషన్స్" సిఇవో యస్.. వెంకటరెడ్డి, వారి బ ందం విద్యార్థులకు శిక్షణ ఇవ్వారన్నారు. ఈ కార్యక్రమాన్ని లొయోల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రెవ.ఫా.డా.జి.ఏ. పి.కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫా.యెస్.మెల్కియర్ ప్రారంభించారు. ఎలక్ట్రానిక్స్ విభాగదిపతి బి.బాలాజీ భాను మరియు అధ్యాపకులు పి.సాయిరాం, ఎల్.ఏకాంబరం, ఏ కాంతారావు, యస్. లక్ష్మీకాంత్, సి.హెచ్.ప్రవీణ్ బాబు మరియు బి.శ శి వారి సహాయ సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీమొదటి సంవత్సరం చదువుతున్న 110 మంది ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గున్న విద్యార్థులు, ఈ కార్యక్రమం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంది అని, ఇటువంటి అవకాశాన్ని కల్పించి ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యానికి వారి ధన్యవాదాలు తెలియజేశారు.



బేసిక్స్ ఆఫ్ ఎలెక్ట్రానిక్ కపోనెంట్స్ అండ్ సెన్సార్స్‌పై అవగాహన కలిపిస్తున్న యస్. వెంకటరెడ్డి

Sat. 08 December 2018
epaper.prajasakti.com/c/34685963

2018-2019

* ఈనాడు : 07.03.2019 *

## వ్యర్థాలకు అర్థం



వస్తువులను పరిశీలిస్తున్న ఫాదర్ రెక్స్ ఏంజిలో,

**కరెన్సీనగర్ (విజయవాడ):** ఆంధ్రా లయోల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆల్కా స్కూల్ విద్యార్థులంతా వ్యర్థాలకు కొత్త అర్థం ఇస్తూ వివిధ ఆకారాలను రూపొందించారు. వాటి ప్రదర్శనను కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేశారు. పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో దీనిని ప్రారంభించి చిన్నారులను అభినందించారు



విద్యార్థులు చేసిన వివిధ ఆకారాల వస్తువులు

## వ్యర్థానికి అర్థం

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల పూర్వ విద్యార్థులచే నడుస్తున్న ఆల్కా స్కూల్ చిన్నారుల సృజన అందరినీ ఆకట్టుకుంది. వ్యర్థాలతో అర్థం చెప్పి ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. వారు రూపొందించిన వస్తువులను కళాశాలలోని ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేశారు. మొక్కతో ఉన్న పూల కుండీకి జీవం ఉన్నట్లు జీన్స్ ప్యాంటు వేయడం, పాత బూట్లతో కాళ్లు చేయడం, పనికిరాని పేపర్లు, అట్టలతో ఇళ్లు, బ్యాగులు, భూమి ఆకారం, గాజులు, తక్కెడ, ఫ్లవర్ వాజులు తదితర వస్తువులు తయారుచేశారు. సందర్శకులు వాటిని చూసి విద్యార్థుల సృజనశైలిని అభినందించారు.



తాము తయారు చేసిన వస్తువులతో చిన్నారులు



మొక్క కూడా మనిషే కదా అని పిల్లల ఆలోచన

* ఈనాడు 13.03.2019 *

* ఈనాడు 10.07.2018 *

**2018-19**

1. The inauguration programme of the 'LEC' 10.07.2018

**లయోల ఇంగ్లీష్ క్లబ్ ప్రారంభం**

[illegible]

* ఈనాడు 11.08.2018 *

BOOK REVIEW

EENADU 11-08-2018

## మన ఆలోచనా దృక్పథం మారాలి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: భారత సమాజంలో మహిళలు ఒక వస్తువుగా పూజించాలని చెబుతూనే మరో వైపు వివక్షకు గురిచేస్తున్నారని ఆంధ్రా లయోలా కళాశాల పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్‌పంజలో అన్నారు. కళాశాల ఫాదర్ గోర్డెన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తక సమీక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్త్రీలకు నిజమైన గౌరవం దక్కాలంటే మన ఆలోచనల దృక్పథం మారాలన్నారు. కళాశాల ఎంసీఏ విద్యార్థిని ఎం.జీనిషా సిరాదేశాయ్, ఉషాటక్కర్ రచించిన 'భారత సమాజం మహిళలు' అనే అంశాన్ని తీసుకొని స్వాతంత్ర్యం ముందు నుంచి ప్రస్తుతం వరకు రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, కుటుంబవ్యవస్థలో వారు ఎదుర్కొనే వివక్షను హృద్యంగా వివరించింది. ఈ పుస్తకానికి కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు అల్లం మేరీ మంజుల రాణి మెంటర్‌గా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేసిన మైత్రిక సంస్థకు చెందిన బుద్ధా అనుదీప్‌ను సత్కరించారు. గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు, సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెక్స్ పంజలో

ఆంధ్రజ్యోతి : 12.02.19

# సినిమాతో చైతన్యం రావాలి



ఫిలిం ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న సాంస్కృతిక, సృజనాత్మకశాఖ సీఈవో విజయభాస్కర్, పక్కన ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్

**మొగల్రాజపురం, ఫిబ్రవరి 12:** సినిమా.. నేటి సమాజంపై తీవ్ర ప్రభావం చూపే సాధనమని రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మకశాఖ సీఈవో దీర్ఘాసి విజయభాస్కర్ పేర్కొన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా కళాశాల విద్యార్థుల కోసం ఫిలిం డివిజన్ కార్పొరేషన్ ముంబయి సహకారంతో మూడు రోజుల పాటు జరగనున్న విజయవాడ ఇంటర్‌నేషనల్ డాక్యుమెంటరీ ఫిలిం ఫెస్టివల్‌ను మంగళవారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా సినిమాలు ఉండాలన్నారు. డాక్యుమెంటరీ తీయడానికి సమాజంపై అవగాహన, ఓర్పు, సాంకేతికతను జోడించే నైపుణ్యం ఉండాలన్నారు. మరో ముఖ్య అతిథి ఫిలిండివిజన్ ముంబయి అసిస్టెంట్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ డాక్యుమెంటరీ ఫెస్టివల్ ప్రతి ఏడాది ముంబయిలో జరుగుతుందని, ఈ సారి లయోలా కళాశాల వేదికగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీపీ కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుతం చాలా సినిమాలు సమాజాన్ని తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబమంతా కలిసి చూసే విధంగా సినిమాలు ఉండాలని కోరారు. విజువల్ కమ్యూనికేషన్ విభాగం హెడ్ ఫాదర్ లూర్దు రాజు మాట్లాడుతూ విస్కాం విద్యార్థులకు ఇదో గొప్ప అవకాశమని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చిత్రాలను చూసి, వాటిలో ఉన్న సాకేంతికతను తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగయరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు. డిజిటల్ ఫిలిం మేకింగ్ వర్క్‌షాపును గురువారం దూరదర్శన్ రిటైర్డ్ కెమెరామేన్ పద్మనాభన్ నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆస్ట్రియన్ ఫిలిం బ్రదర్ జాకబ్ ఆర్‌యూ స్లీపింగ్ చిత్రాన్ని ప్రదర్శించారు.

సాక్షి : 12.02.19

# లయోలాలో ఫిల్మ్ స్క్రీనింగ్ ఫెస్టివల్ ప్రారంభం

**గుణదల(విజయవాడ తూర్పు):** ప్రజలలో చైతన్యం నింపేలా, సమాజంలోని పరిస్థితులను అద్దం పట్టేలా సినిమాలు ఉండాలని ఏపీ సృజనాత్మకత, సాంస్కృతి సమితి ముఖ్య కార్యదర్శి దీర్ఘాసి విజయభాస్కర్ అన్నారు. అంతర్జాతీయ తొలి ఫిల్మ్ స్క్రీనింగ్ ఫెస్టివల్ ఆంధ్ర లయోల కళాశాలలో మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సినిమాల ప్రభావం యువతపై అధికంగా ఉందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫిల్మ్ మేకింగ్‌పై అవగాహన కల్పించే దిశగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. కళాశాల విజువల్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఫిల్మ్ ఫెస్టివల్ జరుగు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విజయభాస్కర్, ఫాదర్ కిషోర్

తుందన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో జాకబ్ ఆర్‌యూ స్లీపింగ్ అనే డాక్యుమెంటరీని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫిల్మ్ డివిజన్ అసిస్టెంట్ మేనేజర్ రమేష్, లయోల కరెస్పాండెంట్ సహాయరాజ్, విజువల్ కమ్యూనికేషన్ విభాగాధిపతి ఫాదర్ లూర్ధురాజు పాల్గొన్నారు.



- ఓపక్క చదువు మరోపక్క పార్ట్‌టైమ్ జాబ్
- తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న విద్యార్థులు
- కళాశాలకు వెళ్తూనే ఉద్యోగానికి..

# జీవితం మొదలు

సంకల్పమే సాయమందిస్తే.. తపన తోడుగా ఉంటే.. పట్టుదలే పెట్టుబడిగా మారితే.. ఆశయం ఆకాశాన్ని చేరుతుంది. అవకాశం.. ఆర్థిక ఇబ్బందిని అధిగమిస్తుంది. ప్రస్తుతం ఈ విద్యార్థులు అదే చేస్తున్నారు. ఆశలు అందనంత దూరంలో ఉన్నా.. ఆర్థిక కష్టాలు వెనక్కి లాగుతున్నా.. అలిసిపోలేదు. బాధ్యతతో మొదటి అడుగు వేశారు. అమ్మానాన్నకు అండగా, చదువుకు చేదోడుగా పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నారు. ఖాళీ సమయాన్ని సినిమా. షికార్లతో వృథా చేస్తున్న నేటి యువతకు సందేశమిస్తూ.. తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** ఆంధ్రా లయోల కళాశాలలో డిగ్రీ అభ్యసిస్తున్న పలువురు విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని పంచుకుంటున్నారు. కళాశాల ఇస్తున్న మిడ్ డే మీల్స్‌తో కడుపు నింపుకొంటూ అమ్మానాన్నకు అండగా ఉంటున్నారు. బీఎస్సీ స్టాటిస్టిక్స్ వరుస సెమిస్టర్లలో 84-85 శాతం సాధిస్తున్న అఖిల్ కేఎఫ్‌సీలో ఆర్డర్ బాయ్‌గా పనిచేస్తూ రూ.5వేలు ఆర్జిస్తున్నాడు. 82 శాతం పర్సంటేజీ తెచ్చుకుంటున్న అంకరాజు ఓ స్వీట్‌షాపులో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఇలా ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. పదుల సంఖ్యలో విద్యార్థులు ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడలో చదువుకోవడానికి వస్తున్న భారాన్ని తగ్గించుకుంటున్నారు.

## అయినవారికి ఆర్థిక అండగా.. చదువుకు చేదోడుగా..

నగరానికి చెందిన కె.వెంకటేశ్వరరావు సంగం డెయిరీలో పాలు, పాల పదార్థాల డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ నెలకు రూ.3వేలు ఆర్జిస్తున్నాడు. వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న తండ్రి, రోజు కూలీగా చేస్తున్న తల్లి కష్టానికి తోడుగా నిలవాలన్న ఆకాంక్షతో వెంకటేశ్వరరావు ఉదయం 6-8.30 వరకు పనికెళ్లి 9.30 గంటల నుంచి కళాశాలకు వెళ్తున్నాడు. వచ్చిన జీతంతో పాటు చదువు బాధ్యతను కూడా తండ్రి చేతుల్లో పెడుతున్నాడు. రెడ్డిగూడేనికి చెందిన అంకరాజు గురునానక్‌నగర్‌లోని ఓ స్వీట్‌షాపులో పనిచేస్తూ నెలకు రూ.3,500 ఆర్జిస్తున్నాడు. నిత్యావసర వస్తువులు, ఫీజులు, బుక్ మెటీరియల్స్‌కు అయ్యే ఖర్చు తల్లిదండ్రులకు భారం కాకూడదన్న భావనతో ఉద్యోగంలో చేరిన ఆ కుర్రాడి కష్టాన్ని చూసిన యాజమాన్యం ఉచిత వసతి కల్పించి ఆదుకుంది. సెమిస్టర్‌లో 79-82 శాతం పర్సంటేజీతో ముందంజలో ఉంటూ లెక్చరర్ కావాలన్న లక్ష్యం దిశగా, సాగుతున్నాడు అంకరాజు.

## చిన్న వయసు.. పెద్ద మనసు..

ప్రైవేట్ బ్యాంకులో లోన్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న రమేశ్ కుమారుడు అఖిల్ కేఎఫ్‌సీలో ఆర్డర్ బాయ్‌గా పనిచేస్తూ నెలకు రూ.5వేలు ఆర్జిస్తున్నాడు. ఆదాయాన్ని తండ్రికే ఇచ్చేస్తూ ఆయన సైడ్ బిజినెస్‌లోనూ పాలుపంచుకుంటున్నాడు. వ్యాపారం నష్టాల్లో సాగడంతో డీలా పడిన తల్లిదండ్రులకు నేనున్నాననే భరోసా కల్పిస్తున్నాడు. బీఎస్సీ స్టాటిస్టిక్స్ చదువుకుంటున్న చాగంటి సిద్ధివాసు చుట్టుగుంటలో ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్లు చెబుతూ రూ.7వేలు ఆర్జిస్తున్నాడు. స్వతహాగా చెస్ క్రీడాకారుడైన వాసు టోర్నమెంట్లకయ్యే ఖర్చును తానే సంపాదించుకుంటున్నాడు. ఒక్కో టోర్నమెంట్‌కు వేలల్లో చేయాల్సిన ఖర్చుతో పాటు రాకపోకలకు తల్లిదండ్రులను బాధించడం ఇష్టంలేక స్వయం ఉపాధితో తనకు అవసరమైనంత తానే సంపాదించుకుంటున్నాడు.

## బ్యాంకు, రైల్వే ఉద్యోగాల కోసం ప్రయత్నించాలనుంది



తల్లిదండ్రులెప్పుడూ మాకు ఈ కష్టం ఉందని పిల్లలకు చెప్పరు. బాధ్యత తీసుకుని సాయమందించడమే కొడుకుగా నా బాధ్యత. అందుకే పార్ట్‌టైమ్ జాబ్‌కు వెళ్తున్నాను.

## అమ్మకు భారం తగ్గించాలనుకున్నాను



నాన్న లేరు. తమ్ముడు ఆరోగ్య సమస్యలతో ఇంటికే పరిమిత మయ్యాడు. అమ్మ రెక్కల కష్టంతోనే మా ఇద్దరినీ పెంచుతోంది. అలాంటి అమ్మకు కొంత సాయంగా ఉంటానన్న ఆశతో పాలు, పాల పదార్థాల డెలివరీ

## పోటీ పరీక్షలు రాస్తాను



సంగం డెయిరీలో పాలు, పాల పదార్థాలను షాపులకు డెలివరీ ఇస్తుంటాను. ఉదయం పనులు పూర్తిచేసుకుని కాలేజీకి వెళ్తుంటాను. వచ్చిన మొత్తాన్ని నాన్నకే ఇచ్చి ఆనందిస్తాను. ఇంట్లో ఆర్థిక కష్టాల గురించి నాన్న చెప్పకపోయినా ఆ బాధ తెలిసిన

ఆంధ్రజ్యోతి : 14.02.2019

ఆంధ్రజ్యోతి 2
విజయవాడ ● గురువారం 14 ఫిబ్రవరి 2019
యువ
www.andhrajyothy.com



- ఓపక్క చదువు.. మరోపక్క పార్ట్‌టైమ్ జాబ్
- తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న విద్యార్థులు
- కళాశాలకు వెళ్తూనే ఉద్యోగానికి..

# జీవితం మొదలు

**సంకల్పమే సాయమందిస్తే.. తపన తోడుగా ఉంటే.. పట్టుదలే పెట్టుబడిగా మారితే.. విజయం ఆకాశాన్ని చేరుతుంది. అవకాశం.. ఆర్థిక ఇబ్బందిని అధిగమిస్తుంది. ప్రస్తుతం ఈ విద్యార్థులు అదే చేస్తున్నారు. ఆశలు అందనంత దూరంలో ఉన్నా.. ఆర్థిక కష్టాలు వెనక్కి లాగుతున్నా.. అలసిపోలేదు. బాధ్యతతో మొదటి అడుగు వేశారు. అమ్మానాన్నకు అండగా.. చదువుకు చేదోడుగా పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నారు. ఖాళీ సమయాన్ని సినిమా, షికార్లతో వృథా చేస్తున్న నేటి యువతకు ఆదర్శమవుతూ.. తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.**

**ఆంధ్రజ్యోతి, విజయవాడ** : ఆంధ్రా లయోల కళాశాలలో డిగ్రీ అభ్యసిస్తున్న పలువురు విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని పంచుకుంటున్నారు. కళాశాల ఇస్తున్న మిడ్ డే మీల్స్‌తో కడుపు నింపుకొంటూ అమ్మానాన్నకు అండగా ఉంటున్నారు. బీఎస్సీ స్టాటిస్టిక్స్ వరుస సెమిస్టర్లలో 84-85 శాతం సాధిస్తున్న అఖిల్ కేఎఫ్‌సీలో ఆర్డర్ బాయ్‌గా పనిచేస్తూ రూ.5వేలు ఆర్జిస్తున్నాడు. 82 శాతం పర్సంటేజీ తెచ్చుకుంటున్న అంకరాజు ఓ స్వీట్‌షాపులో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఇలా ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. పదుల సంఖ్యలో విద్యార్థులు ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడలో చదువుకోవడానికి వస్తున్న భారాన్ని తగ్గించుకుంటున్నారు.

### అయినవారికి ఆర్థిక అండగా.. చదువుకు చేదోడుగా..

నగరానికి చెందిన కె.వెంకటేశ్వరరావు సంగం డెయిరీలో పాలు, పాల పదార్థాల డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ నెలకు రూ.5వేలు ఆర్జిస్తున్నాడు. వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న తండ్రి, రోజు కూలీగా చేస్తున్న తల్లి కష్టానికి తోడుగా నిలవాలన్న ఆకాంక్షతో వెంకటేశ్వరరావు ఉదయం 6-8.30 వరకు పనికెళ్లి 9.30 గంటల నుంచి కళాశాలకు వెళ్తున్నాడు. వచ్చిన జీతంతో పాటు చదువు బాధ్యతను కూడా తండ్రి చేతుల్లో పెడుతున్నాడు. రెడ్డిగూడేనికి చెందిన అంకరాజు గురునానక్‌నగర్‌లోని ఓ స్వీట్‌షాపులో పనిచేస్తూ నెలకు రూ.3,500 ఆర్జిస్తున్నాడు. నిత్యావసర వస్తువులు, ఫీజులు, బుక్ మెటీరియల్స్‌కు అయ్యే ఖర్చు తల్లిదండ్రులకు భారం కాకూడదన్న బావనతో ఉద్యోగంలో చేరిన ఆ కుర్రాడి కష్టాన్ని చూసిన యాజమాన్యం ఉచిత వసతి కల్పించి ఆదుకుంది. సెమిస్టర్‌లో 79-82 శాతం పర్సంటేజీతో ముందంజలో ఉంటూ లెక్చరర్ కావాలన్న లక్ష్యం దిశగా, సాగుతున్నాడు అంకరాజు.

### చిన్న వయసు.. పెద్ద మనసు..

ప్రైవేట్ బ్యాంకులో లోన్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న రమేశ్ కుమారుడు అఖిల్ కేఎఫ్‌సీలో ఆర్డర్ బాయ్‌గా పనిచేస్తూ నెలకు రూ.5వేలు ఆర్జిస్తున్నాడు. ఆదాయాన్ని తండ్రికే ఇచ్చేస్తూ ఆయన సైడ్ బిజినెస్‌లోనూ పాలుపంచుకుంటున్నాడు. వ్యాపారం నష్టాల్లో సాగడంతో డీలా పడిన తల్లిదండ్రులకు నేనున్నాననే భరోసా కల్పిస్తున్నాడు. బీఎస్సీ స్టాటిస్టిక్స్ చదువుకుంటున్న చాగంటి సిద్ధివాసు చుట్టుగుంటలో ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్లు చెబుతూ రూ.7వేలు ఆర్జిస్తున్నాడు. స్వతహాగా చెస్ క్రీడాకారుడైన వాసు టోర్నమెంట్లకయ్యే ఖర్చును తానే సంపాదించుకుంటున్నాడు. ఒక్కో టోర్నమెంట్‌కు వేలల్లో చేయాల్సిన ఖర్చుతో పాటు రాకపోకలకు తల్లిదండ్రులను బాధించడం ఇష్టంలేక స్వయం ఉపాధితో తనకు అవసరమైనంత తానే సంపాదించుకుంటున్నాడు.

### బ్యాంకు, రైల్వే ఉద్యోగాల కోసం ప్రయత్నించాలనుంది

### అమ్మకు భారం తగ్గించాలనుకున్నాను

### పోటీ పరీక్షలు రాస్తాను

సంగం డెయిరీలో

ఆంధ్రజ్యోతి : 15.02.19




మాట్లాడుతున్న నికోలస్ భూతపాటి, ఫాదర్ మిల్కియోర్ తదితరులు

# ముగిసిన ఫిల్మ్ ఫెస్టివల్

మొగల్రాజపురం , ఫిబ్రవరి 14 : ఆంధ్రా లయోల కళాశాల, విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం, మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ సంయుక్తంగా నిర్వహించిన విజయవాడ ఫస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ గురువారం ముగిసింది. మూడోరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నికోలస్ భూతపాటి సినిమా ఎడిటింగ్‌లో మెలకువల గురించి వివరించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కియోర్ మాట్లాడుతూ విద్యార్థుల ఊహాశక్తికి సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి సమాజాన్ని ప్రస్ఫుటించే చిత్రాలను తీయవచ్చన్నారు. విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఫాదర్ లూర్థురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిల్మ్ డివిజన్ డైరెక్టర్ జనరల్ ప్రశాంత్ పత్రా సహకారంతో పలు అంతర్జాతీయ చిత్రాలను ప్రదర్శించారు. విద్యార్థులు, అధ్యాపక బృందం శ్రీధర్, ఏలిషా, హేమంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

THE HINDU 18-01-2019

# Top business school makes its foray into Amaravati

## Also, it's XLRI's maiden venture in south India

STAFF REPORTER
VIJAYAWADA

Amaravati has got yet another premier educational institution with the foray of XLRI-Xavier School of Management.

Chief Minister N. Chandrababu Naidu laid the foundation for its Amaravati campus at Inavolu in Thullur mandal of Guntur district on Thursday.

Speaking at the event, Mr. Naidu said it was the first campus of the reputed business school in south India after the Jamshedpur and Bhubaneswar campuses.

The management of XLRI came forward to set up the Amaravati campus at an estimated cost of ₹235 crore, for which the State government allotted 50 acres.



**Happening place:** N. Chandrababu Naidu with the participants of a cultural programme organised on the occasion of laying the stone for XLRI campus, at Inavolu. ▪ CH.VIJAYA BHASKAR

### Temporary campus

It would start functioning later this year at Andhra Loyola College in Vijayawada city temporarily.

The Chief Minister said that the Central government was to set up 11 educational institutions of national importance as per the A.P. Reorganization Act.

The State government allotted 2,912 and gave ₹132 crore for the construction of compound walls.

XLRI, Jamshedpur, Mr. Naidu said, has thoughtfully designed world-class infrastructure facilities and expressed happiness that XLRI has completed 70 years of grooming global business leaders. It was a matter of coincidence that XLRI was entering its platinum jubilee celebration year in 2019, he stated.

### Director thanks Naidu

XLRI Jamshedpur Director Fr. E Abraham, S. J. said laying of the foundation for its Amaravati campus was a historic occasion and that he has special gratitude to the CM and the A.P. government for its support.

Municipal Administration Minister P. Narayana, MLAs T. Sravan Kumar and Phillip C. Tocher, District Collector K. Sasidhar, CRDA Commissioner Cherukuri Sreedhar, and XLRI Jamshedpur Dean (Administration and Finance) Fr. Jerome Cutinha were among those present.




రాజధాని ప్రాంతంలో ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# నాలెడ్జికి చిరునామా నవ్యాంధ్ర!

• ఐనవోలులో ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ క్యాంపస్ శంకుస్థాపన సభలో సీఎం చంద్రబాబు

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, జనవరి 17: భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జికి చిరునామాగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని అమరావతిలోని ఐనవోలు వద్ద గురువారం దేశంలోని బిజినెస్ స్కూల్స్‌లో ఒకటైన జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ) క్యాంపస్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రముఖ

- మిగతా 6వ పేజీలో

ఆంధ్రభూమి 18-01-2019

# నాలెడ్జికి చిరునామా నవ్యాంధ్ర!

మేనేజ్‌మెంట్ స్కూల్ ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ దక్షిణ భారతదేశంలో తొలి క్యాంపస్‌ను అమరావతిలో నెలకొల్పుతోందని చెప్పారు. దీని నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఈరోజు చాలా మంచిరోజన్నారు. ప్రభుత్వం 50 ఎకరాల భూమి ఇస్తే రూ. 235 కోట్ల వ్యయంతో ఇక్కడ క్యాంపస్ నిర్మిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం, అమృత వంటి యూనివర్సిటీలు రాష్ట్రానికి వచ్చాయని, ఇప్పుడు ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ కూడా వచ్చిందన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కేంద్రం ఐఐటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏఐఎంఎస్ వంటి 11 విద్యా సంస్థలను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. వాటికోసం 2,912 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో ప్రారంభించిన కియా మోటార్స్ తొలి కారు ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 29న రోడ్డెక్కనున్నట్లు వెల్లడించారు. ఈ సంస్థ కూడా 8నెలల్లో క్యాంపస్ నిర్మాణం పూర్తి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐకు ప్రభుత్వం, సీఆర్‌డీఏ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్స్ సీ టాచర్, గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జానీమూన్, మంగళగిరి మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ 18-01-2019





ఎక్స్ఎల్ఆర్ఐ క్యాంపస్‌కు శంకుస్థాపన చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

# నాలెడ్జ్ కేంద్రంగా నవ్యాంధ్ర

**• జేవియర్ విద్యా సంస్థకు చంద్రబాబు శంకుస్థాపన**
**• రూ. 235 కోట్లతో ఐనవోలులో క్యాంపస్ • 50 ఎకరాల కేటాయింపు**
**• ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**అమరావతి ఆంధ్రప్రభ :** అమరావతిలో మరో ప్రతిష్టాత్మక విద్యా[illegible]కు అంకురార్పణ జరిగింది. దేశం లోని బిస్కూల్స్‌లో ఒక టైన జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఎక్స్ఎల్ఆర్ఐ)క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఐనవోలు గ్రామం వద్ద క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాలెడ్జ్‌కి చిరునామాగా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రముఖ ఎక్స్ఎల్ఆర్ఐ దక్షిణ భారతదేశంలో మొదటి క్యాంపస్ అమరావతిలో నెలకొల్పుతోందని, దాని నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు. 1949లో ప్రారంభమైన ఈ సంస్థకు జంషెడ్‌పూర్, భువనేశ్వర్‌లలో క్యాంపస్‌లు ఉన్నాయని తెలిపారు. మనం 50 ఎకరాల భూమి ఇస్తే 235 కోట్లతో ఇక్కడ క్యాంపస్ నిర్మిస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా ఈ క్యాంపస్ ఎదగాలన్న ఆకాంక్షను ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. ప్రపంచం లోని అత్యున్నత పరిశోధనా సంస్థలతో ఈ సంస్థ అవగాహన ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు.

ఈ సంస్థ నిర్మించబోయే పాఠశాలకు ఎనిమిది ఎకరాల భూమి ఇస్తున్నట్లు సీఎం ప్రకటించారు. దేశం లోని టాప్ 20 విద్యాసంస్థల్లో కనీసం పది సంస్థలను ఇక్కడకు రప్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే విట్, ఎస్సారెమ్, అమృత వంటి సంస్థలు వచ్చాయని, ఇపుడు ఎక్స్ఎల్ఆర్ఐ కూడా వచ్చిందన్నారు. భవిష్యత్‌లో దేశం లోని అత్యున్నత విద్యాసంస్థలన్నీ అమరావతిలో కొలువుదీరతాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. నాలెడ్జ్‌పై పెట్టుబడులు పెడితే మంచి ఫలితాలు వస్తాయని, రాజధాని అమరావతి నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నాలెడ్జ్ ద్వారానే అన్ని రంగాల్లో సమర్థవంతమైన నాయకత్వం పెంపొందుతుందని, ఏ రాష్ట్రానికైనా రాజధాని ఆస్తి అని సిఎం అన్నారు. అటువంటి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల చొరవ, త్యాగం రాష్ట్రం మరువదని అన్నారు. ఇప్పటి వరకు చదువులు, ఉద్యోగాల కోసం మనం ప్రపంచం లోని అన్ని ప్రాంతాలకు వెళ్లేవారమని ఇక ముందు ప్రపంచమే మన వద్దకు వస్తుందన్నారు.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కేంద్రం ఐటిఐ, ఐఐఎం, వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఎఐఎంఎస్ వంటి 11 విద్యా సంస్థలను ఏర్పాటు చేయాల్సి ఉందని, వాటి కోసం 2912 ఎకరాల భూమి కేటాయించినట్లు చంద్రబాబు తెలిపారు. అంతే కాకుండా వాటి కాంపౌండ్ వాల్స్ కోసం 132 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దేశం లోని వంద టాప్ విశ్వవిద్యాలయాల్లో ఆరు మన రాష్ట్రం లోనే ఉన్నట్లు తెలిపారు. 30 దేశాలు 679 మంది విద్యార్థులను ఎంపిక చేస్తే వారిలో 258 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే ఉన్నట్లు చెప్పారు. ఎవరు అడ్డుకున్నా రాష్ట్రంలో అభివృద్ధి ఆగదని, అనుకున్న లక్ష్యానికి అన్ని పూర్తి చేస్తామన్నారు. అనంతపురం జిల్లాలో ప్రారంభించిన కియా మోటార్స్ తొలి కారు ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 29వ తేదీన రోడ్డెక్కనున్నట్లు చెప్పారు. అలాగే ఈ సంస్థ కూడా 8 నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అమరావతిలో అత్యంత ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా డక్ట్ ద్వారా గ్యాస్, మంచినీరు, సమాచార కేబుల్స్, మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వివరించారు. అలాగే రాజధాని మొత్తానికి ఒకేచోట ఏసి యూనిట్ ఏర్పాటు చేసి కావాల్సిన ఇంటికి పంపించే వ్యవస్థ గురించి పరిశీలించమని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా అమరావతిలో ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెంచుతామని తెలిపారు. మొక్కలు ఎక్కువగా నాటి చెట్లను పెంచాల్సిన అవసరం ఉందని అలాగే ప్రకృతి సేద్యం ద్వారా మంచి ఆహారం, మంచి గాలితో పాటు కృష్ణానది నుంచి మంచి నీరు అందిస్తే వందేళ్లకు పైగా బతకడానికి అవకాశం ఉంటుందన్నారు.

అమరావతిని ఆనంద నగరంగా, దేవతల రాజధానిగా సిఎం చంద్రబాబు అభివర్ణించారు. ఎక్స్ఎల్ఆర్ఐకు ప్రభుత్వం, సీఆర్డీఏ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు అన్ని ఇక్కడే ఉన్నాయని, నిర్మాణాలు వేగంగా పూర్తవుతాయని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ నారాయణ, ఎమ్మెల్యే శ్రావణకుమార్, నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిఫ్స్ సీ టాచర్, జడ్‌పి ఛైర్‌పర్సన్ జానీమూన్, మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవి, కలెక్టర్ కోన శశిధర్, సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,. గుంటూరు బిషప్ ఫాదర్ బి చిన్నబత్తిని, విజయవాడ బిషప్ ఫాదర్‌టి జోసెఫ్ రాజారావు, ఆంధ్ర జోసూట్ ప్రావిన్స్ ప్రొవిన్షియల్ ఫాదర్ పిఎస్ అమల్‌రాజు, ఎక్స్ఎల్ఆర్ఐ జంషెడ్‌పూర్ డైరెక్టర్ ఫాదర్ ఈ అబ్రహం, అడ్మినిస్ట్రేటివ్ అండ్ ఫైనాన్స్ డీన్ ఫాదర్ జెరోమ్ కుటిన్హా, అకడమిక్ డీన్ డాక్టర్ ఆషిష్ కె పాణి, అమరావతి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫాదర్ కెఎస్ కాసిమర్ తదితరులు కూడా పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 18-01-2019




ఎక్స్ఎల్ఆర్ఐ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# సమర్థ నాయకత్వంతోనే అభివృద్ధి

- నాలెడ్జ్‌కు చిరునామాగా అమరావతి
- నీరు, గ్యాస్ తరహాలో ప్రతి ఇంటికీ ఏసీ సప్లై
- ఎక్స్ఎల్ఆర్ఐ శంకుస్థాపన సభలో సీఎం

గుంటూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సమర్థ నాయకత్వంతో ఏ రంగమైనా అభివృద్ధి సాధిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. అమరావతిని ఆనంద, అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆసియాలో ప్రసిద్ధిగాంచిన జేవియర్ లేబర్ రిలేషన్స్ ఇన్‌స్టిట్యూషన్(ఎక్స్ఎల్ఆర్ఐ)కు గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం ఐనవోలులో గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక సంస్థ ఎక్స్ఎల్ఆర్ఐ అమరావతిలో విద్యాసంస్థను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. జెస్యూట్ మిషనరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్ఎల్ఆర్ఐకు 50 ఎకరాలు ఇచ్చామని, రూ.250 కోట్లతో క్యాంపస్ నిర్మాణం చేపడతారని తెలిపారు. ఎక్స్ఎల్ఆర్ఐ దేశంలో అత్యున్నత మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోందని, దేశంలో నాలుగో క్యాంపస్‌ను అమరావతిలో నిర్మిస్తున్నారన్నారు. ఫలితంగా ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇక్కడే ఉన్నతవిద్య చదువుకునే వీలుకలుగుతుందన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా అమరావతిని తయారు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ పైప్‌లైన్ ద్వారా తాగునీరు, గ్యాస్ ఇస్తున్నట్లే ఏసీని కూడా సప్లై చేయనున్నట్లు తెలిపారు. దీని కోసం యూనిట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. రైతుల నుంచి సమీకరించిన భూములు అభివృద్ధి చేసి వారికే ఇవ్వటంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.

## అత్యున్నత విద్యకు

# అమరావతే నెలవు

### ఎక్స్ఎల్ఆర్ఐ క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన




విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : భవిష్యత్‌లో దేశంలోని అత్యున్నత విద్యాసంస్థలన్నింటికీ అమరావతి కేంద్రంగా మారుతుందని, నాలెడ్జ్‌కి చిరునామాగా ఏపీ అవతరిస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిలోని ఐనవోలు వద్ద గురువారం మధ్యాహ్నం దేశంలోని బి- స్కూల్స్ లో ఒకటైన జేవియర్ స్కూల్ ఆఫ్

విశాలాంధ్ర 18-01-2019

# Naidu lays stone for XLRI new campus

- The new campus of XLRI Amaravati is being set up at Inavolu village in Tullur mandal in Guntur district
- It is coming up in an area of 50 acres and will train about 5,000 students in business management

OUR BUREAU

**Amaravati:** Chief Minister N Chandrababu Naidu laid foundation stone for construction of XLRI - Xavier School of Management, one of India's premier B-Schools at their new campus in Amaravati on Thursday.

Addressing a gathering on this occasion, Naidu said, "XLRI Jamshedpur has thoughtfully designed world-class infrastructure facilities and has become one of the most reputed national B-Schools. XLRI practices what it preaches. It observes value orientation in every sphere of life. I am happy to learn that XLRI has completed 70 glorious years of educating global business leaders and focused on training future business leaders."

The new campus of XLRI Amaravati is being set up at Inavolu village in Tullur mandal in Guntur district on a sprawling area of 50 acres. The new campus would accommodate around 5,000 students to provide post-graduate and undergraduate programmes in management education.

The Chief Minister further said that the State government has been encouraging knowledge society and bringing all national and international reputed educational institutions to Amaravati.

He criticised that despite the mandate of the Central government to establish 11 Central universities under the AP Reorganisation Act, they did not establish them in true spirit. The State government allotted sufficient land to the 11 institutions and spent huge amount from its own pocket, he said.

In his address, Fr. E Abraham, S J Director, XLRI Jamshedpur said, "It is our belief that in emphasising value-based management education, we will be grooming business leaders who will serve as catalysts of change and become responsible leaders of tomorrow that will carve the destiny of a new India."

Minister P Narayana, Anglo Indian MLA Phillip C Tocher, Tadikonda MLA T Sravan Kumar, District Collector K Sasidhar, Fr. B Chinnabathini D D Bishop of Guntur, Fr. T Joseph Raja Rao, D D Bishop of Vijayawada and others participated in the programme.




Chief Minister N Chandrababu Naidu lays the stone for XLRI Amaravati campus at Ianvolu village in Guntur district on Thursday. Father E Abraham, Director, XLRI, and others are also seen.

# YSRCP takes the cake in abuse: CM

- Referring to YS Sharmila's complaint, Naidu warns of stern action against anyone found crossing the line in criticising political opponents on social media
- Condemns abusive posts and propaganda indulged in by Jagan's supporters against former CBI JD Lakshminarayana and now against Pawan Kalyan's personal life
- Says YSRCP sympathisers did not spare even his family

Amaravati: TDP president and Chief Minister N Chandrababu Naidu warned that law of land would take its course automatically if anyone crosses line in criticising political opponents online. He made these remarks during a teleconference with party leaders on Thursday in reference to the complaint by YSRCP president Y S Jaganmohan Reddy's sister Sharmila to Hyderabad police over alleged calumny against her in social media. He described Sharmila's complaint against TDP leaders "unfortunate".

Naidu said that it was YSRCP which had been misusing the social media in the state posting abusive content and launching smear campaign against individual leaders on social media. "Jagan followers carried negative propaganda against CBI former joint director V Lakshminarayana when he was probing Jagan's scams. They created hurdles in investigation of the case by using social media as a tool. They even dared to spread false propaganda against judges also," Naidu said.

The Chief Minister also referred to "abusive and illegal content" being posted by YSRCP supporters against Jana Sena president Pawan Kalyan's personal life, particularly his marriages. "They posted abusive and offensive content against the TDP women leaders. They even carried out propaganda against even my family," observed Naidu.

Stating that he would not allow anybody to misuse the social media in the state, the TDP chief said action would be taken against the accused persons irrespective of their political affiliation in case of such violations of decency.

HANS INDIA 18-01-2019

18.01.2019

ఈనాడు 18-01-2019






మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో మంత్రి నారాయణ, శాసనసభ్యుడు శ్రావణ్‌కుమార్, జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ జానీమూన్, జిల్లాపాలనాధికారి కోన శశిధర్, సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్, ఎక్స్‌ఎల్‌ఆర్ఐ ప్రతినిధులు బిషప్ చిన్నబత్తిని, బిషప్ రాజారావు, ఫాదర్ అమల్‌రాజ్, ఎక్స్‌ఎల్‌ఆర్ జంషెడ్‌పూర్ డైరెక్టర్ అబ్రహాం



నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందిస్తున్న చంద్రబాబు



చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న స్థానిక రైతులు

# అమరావతికి మరో మణిహారం

## ఎక్స్‌ఎల్‌ఆర్ఐ క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు డిజిటల్, గుంటూరు

అమరావతిని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఐనవోలులోని జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఎక్స్‌ఎల్‌ఆర్ఐ) క్యాంపస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని గురువారం శంకుస్థాపన చేశారు. గుంటూరు బిషప్ ఫాదర్ బీ చిన్నబత్తిని డీడీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యోతిప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆంధ్రజేసూట్ ప్రావిన్స్, ప్రావిన్షియల్ ఫాదర్ పీఎస్ అమల్‌రాజ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎక్స్‌ఎల్‌ఆర్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాలు కోరినా.. అందుకు అనుగుణంగా ఏర్పాటుకు సహకరించలేదని, అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలా సహకరించారాని కొనియాడారు. రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో కోర్సులు మొదలుపెడతామని, ఈ ఏడాది జూన్‌లో పార్ట్‌టైమ్ కోర్సులు ప్రారంభిస్తామని చెప్పారు. ఎక్స్‌ఎల్‌ఆర్ఐ జంషెడ్‌పూర్ డైరెక్టర్ ఫాదర్ ఈ.అబ్రహాం మాట్లాడుతూ ఎక్స్‌ఎల్‌ఆర్ఐలో విలువ ఆధారిత మేనేజ్‌మెంట్ విద్యను అందిస్తున్నామని, మార్పునకు నాంది పలికే వ్యాపార నాయకులను తీర్చిదిద్దుతున్నామన్నారు. అంతర్జాతీయ వ్యాపార నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. అమరావతిలో నూతన క్యాంపస్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని, ఇక్కడ ఏర్పాటు చేసేందుకు సహకరించి[illegible] ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అధికారు[illegible] ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బిషప్ ఫాదర్ టీ జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ ఇక్కడ బోధించబోయే ప్రతిపాదిత కోర్సుల్లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌తోపాటు, ఇతర ప్రోగ్రామ్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, తాడికొండ శాసనసభ్యుడు శ్రావణ్ కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్, నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్ సీ థోచర్, సీఆర్‌డీఏ కమిషనరు శ్రీధర్, గుంటూరు జిల్లా కలెక్టర్ శశిధర్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు : 18-01-2019




ఎక్స్ఎల్ఆర్ఐ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. చిత్రంలో బిషప్ చిన్నబత్తిని భాగ్యయ్య, శాసనసభ్యుడు శ్రావణ్‌కుమార్, ఎక్స్ఎల్ఆర్ఐ జంషెడ్‌పూర్ అకడమిక్ డీన్ అశీష్, అడ్మినిస్ట్రేటివ్ డీన్ కుటినహ, కలెక్టర్ కోన శశిధర్, తెదేపా నేత గంజి చిరంజీవి, గుంటూరు జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్

## విజ్ఞానానికి రాష్ట్రం చిరునామా

- ఉద్యోగాల సృష్టిలో ఏపీ ముందంజ
- నైపుణ్యాభివృద్ధిలోనూ రాష్ట్రానిదే అగ్రస్థానం
- ఎక్స్ఎల్ఆర్ఐ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

2లో

# విజ్ఞానానికి రాష్ట్రం చిరునామా

- ఎక్స్ఎల్ఆర్ఐ శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు డిజిటల్, గుంటూరు: 'దేశంలో మేటి విద్యాసంస్థలు అమరావతిలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఎక్కువ ఉద్యోగాలు సృష్టించిన రాష్ట్రాల్లో ఏపీ ముందంజలో ఉంది. నైపుణ్యాభివృద్ధిలో మనమే ప్రథమస్థానంలో ఉన్నాం. భవిష్యత్తులో అమరావతి విజ్ఞానానికి కేంద్రమవుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 'ఆలోచన, అంచనా, ఊహాశక్తితోనే ప్రస్తుతం దిగ్గజ సంస్థలు ప్రపంచాన్ని శాసిస్తున్నాయి. ఇలాంటి ఆలోచనలతోనే ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలి. దేశం, రాష్ట్రాలు ఉజ్వల భవిష్యత్తు సాధించాలంటే విద్యపై దృష్టి పెట్టాలి. అన్ని రంగాలకు సమప్రాధాన్యం ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఐనవోలులో జేవియర్ స్కూల్‌ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎక్స్ఎల్ఆర్ఐ) 50 ఎకరాల్లో నిర్మిస్తున్న క్యాంపస్‌కు ముఖ్యమంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీకి ప్రాధాన్యమిచ్చాం. 20 ఇంజినీరింగ్ కళాశాలలను 250కి పెంచాం. సైబరాబాద్ సిటీని ఏర్పాటు చేశాం. వాటిని సమర్థంగా వినియోగించుకున్న వారందరూ ప్రపంచవ్యాప్తంగా ఐటీ నిపుణులుగా సేవలందిస్తున్నారు. ఇదే విధంగా అమరావతి సైతం వృద్ధి చెందుతుంది' అని పేర్కొన్నారు. '1949లో ప్రారంభమైన ఎక్స్ఎల్ఆర్ఐ దేశంలో మేటి విద్యాసంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. అమరావతిలో ఏర్పాటుచేసిన ఈక్యాంపస్ భవిష్యత్తులో మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రపంచశ్రేణి ప్రమాణాలను అందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరు నెలల్లో పార్ట్‌టైం కోర్సులు ప్రారంభించి ఎనిమిది నెలల్లో పూర్తిస్థాయి క్యాంపస్‌ను అందుబాటులోకి తేవాలని యాజమాన్యానికి సూచించారు. ఎక్స్ఎల్ఆర్ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న లయోలా స్కూల్‌ఆఫ్ ఎక్సలెన్స్‌కు ఎనిమిదెకరాలు కేటాయించేందుకు హామీనిచ్చారు.

### ఇంటింటికీ ఏసీ సరఫరా చేస్తాం...

'రాజధానిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి గద్దల్లా కేంద్రం, తెలంగాణ మనపై పడుతున్నాయి. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతిని మేటి రాజధానిగా తీర్చిదిద్దుతాం'అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న 11 విద్యాసంస్థల నిర్మాణంలోనూ కేంద్రం చిన్నచూపు చూస్తోందని వివరించారు. 2,912 ఎకరాల భూములిచ్చి, రూ.132కోట్లతో ప్రహరీలు నిర్మించినా పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సాంకేతికతను వినియోగించి అవసరమైన ఏసీ యంత్రాలను ఏర్పాటుచేసి రాజధానిలోని ఇళ్లకు గ్యాస్, విద్యుత్తు మాదిరి ఏసీని సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నామన్నారు. గతంలో రాష్ట్రంలో తమ సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకు ఫోటాన్, వోక్స్‌వ్యాగన్ సంస్థలు ముందుకొచ్చినా కాంగ్రెస్ హయాంలో వారంతా కొన్ని కారణాలతో వెనక్కి వెళ్లిపోయారని గుర్తుచేశారు. త్వరలో అనంతపురంలో తయారుచేస్తున్న కియా సంస్థ తొలి కారు బయటకు వస్తుందని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, గుంటూరు బిషప్ ఫాదర్ బీ చిన్నబత్తిని డీడీ, విజయవాడ బిషప్ ఫాదర్ టీ జోసెఫ్ రాజారావు, ఆంధ్ర జెసూట్ ప్రావిన్స్ ప్రావిన్షియల్ ఫాదర్ పీఎస్ అమల్‌రాజ్, ఎక్స్ఎల్ఆర్ఐ జంషెడ్‌పూర్ డైరెక్టర్ ఫాదర్ ఈ. అబ్రహం, సీఆర్‌డీఏ కమిషనరు శ్రీధర్, కలెక్టర్ కోన శశిధర్ పాల్గొన్నారు.

THE TIMES OF INDIA 18-01-2019



# CM lays foundation for XLRI's Amaravati campus

Times News Network

## PERMANENT CAMPUS TO BE READY BY 2021

➤ XLRI's Amaravati campus to come up in 50 acres of land at Inavolu village in Thullur mandal

➤ Institute to provide post-graduate and undergraduate programs in management




➤ XLRI-Amaravati plans to start classes from 2019-20 academic year from a makeshift campus

₹250 crore to be spent on construction of Amaravati campus

**Amaravati:** Chief minister N Chandrababu Naidu laid the foundation stone for the Amaravati campus of XLRI (Xavier Labour Relations Institute), one of the country's oldest and premier management schools, at Inavolu village in Thullur mandal in the capital city region, on Thursday.

Speaking on the occasion, Naidu said it's a matter of pride that XLRI (based in Jamshedpur, Jharkhand), which is one of the most prestigious and reputed management institutes in the country, has decided to set up its campus in Amaravati. "XLRI practices what it preaches. I am happy to learn that XLRI has completed 70 glorious years of making global business leaders," the CM said.

Stating that Amaravati will become the country's knowledge and economy hub in the future, Naidu assured full support to all the premier educational institutions which would be setting their base in the state. "The government is ready to roll out a red carpet to the top educational institutions that are willing to open their campuses in Amaravati," the CM said, adding that he believes that the state would prosper only with the presence of universities and colleges which are globally famed.

The CM observed that innovative ideas and the courage to think differently are what separate global business leaders from others. "Microsoft, Google and Uber became world leaders in their own sectors with innovative thinking and dedication in implementation," he noted, and explained that capital city Amaravati is also making waves across the world because of its innovative way of land pooling.

Stating that farmers voluntarily gave up nearly 33,000 acres of land due to their faith in his leadership, Naidu said he will not fail their hopes and that's why his government has roped in several premier institutions and companies to set shops in the capital city.

The CM once again lashed out at the Centre for not extending cooperation to the newly-formed state. "We have handed over nearly 2,911 acres of land for the setting up of central educational institutions in the state and spent close to ₹135 crore to build compound walls. Unfortunately, the Centre is delaying the completion of these prestigious universities," he lamented.

Guntur bishop Fr B Chinnabathini DD, Vijayawada bishop Fr T Joseph Raja Rao, XLRI-Jamshedpur director Fr E Abraham, finance dean Fr Jerome Cutinha, academics dean Dr Ashis K Pani, chief administrative officer of XLRI-Amaravati Fr KS Casimir, minister Dr P Narayana, CRDA commissioner Sreedhar, Guntur district collector Kona Sasidhar and others were also present.

18-01-2019

* సాక్షి: 18.07.2018 *

# స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి 'వందేమాతరం'

**లబ్బీపేట:** బకీంచంద్ర చటర్జీ రచించిన ఆనంద్‌మఠ నవలలోని వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని ఆంధ్రా లయోలా కళాశాల చరిత్ర విభాగం రీడర్ మొవ్వ శ్రీనివాసరెడ్డి అన్నారు. బకీంచంద్ర చటర్జీ జయంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీరోడ్డులోని సిద్ధార్థ మహిళా కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీనివాసరెడ్డి ఆనందమఠ నవల గురించి వివరించారు. భకించంద్ర చటర్జీ 1881లో నవలను రచించగా, 1886లో రవీంద్రనాథ్ ఠాగూర్ మొట్టమొదటిగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో ఆలపించినట్లు తెలిపారు. ఆనాడు కర్జన్ ప్రభువు భారతీయుల మధ్య ఉన్న సామరస్యాన్ని దెబ్బతీసేందుకు బెంగాల్‌ను విభజన చేయగా, అందరూ కలిసి వందేమాతర ఉద్యమం చేపట్టినట్లు పేర్కొన్నారు. బ్రిటీషు వారిని ఎదుర్కొని, ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో ముందుకు నడిపించడానికి ఈ గీతం ఎంతో స్ఫూర్తినిచ్చిందని చెప్పారు.

* ఆంధ్రప్రభ : 18.07.2018 *

# సిద్దార్థలో బంకించంద్ర ఛటర్జీ 180వ జయంతి




మాట్లాడుతున్న దృశ్యం

**మొగల్రాజపురం, జూలై 17 (ప్రభ న్యూస్) :** శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్ద మహిళా కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శ్రీ బంకిం చంద్ర ఛటర్జీ 180 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభలో మొవ్వ శ్రీనివాసఖ రెడ్డి త్రీడర్, చరిత్ర విభాగం ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్దులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆనంద నవల గురించి వివరించారు. ఆ నవలోని వందేమాతరం గేయాన్ని దాన్ని అర్దం ఎంతో వివరించగా తెల్పారు. బకించంద్ర ఛటర్జీ 1881లో ఆనంద్‌మఠ, 1886 లో రవింద్రనాద్ ఠాగూర్ మొట్టమొదటి సారి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశం లో ఆలపించారు. ఆనాడు కర్జన్ ప్రభువు భారతీయుల మధ్య ఉన్ని సాదురస్యాన్ని పొగొట్టడానికి బెంగాల్ విభజన చేశారు. ఈ విభజనకి వ్యతిరేకంగా హిందువులు, ముస్లింలు, గంగానది ఒడ్డున రాఖీలను కట్టుకొని బెంగాల్ విభజన రద్దు అయ్యేంతవరకు కలసి ఉంటామని కలసి ఉండి వందేమాతరం ఉద్యమం చేపట్టారు. బ్రిటీష్ వారిని ఎదుర్కొని వందేమాతరం ఉద్యమాన్ని తీవ్ర స్దాయిలో నడిపించటానికి ఈ గీతం ఎంతో స్ఫూర్తి నిచ్చిందని తెలుపారు. ఈ వందేమాతర గీతం బ్రిటీష్ వారికి ఎంతో అసహనాన్ని నింపేది. ఒక ఎద్దుకు ఎర్రకండువా కనపడితే ఎంత కోపం వస్తుందో అంతటి ఆగ్రహాన్ని ఆంగ్లేయులకు ఈ వందేమాతరంగీతం తెప్పించిందని తెలిపారు. ఫలితంగా బెంగాల్ విభజన రద్దయింది స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులు సాధించిన మొట్టమొదటిఘన విజయం. నేటి విద్యార్దులు ఈ స్ఫూర్తిని తీసుకొని నేటి సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించే ధైర్యంగా ఉండాలని, దేశానికి తమవంతు సేవా చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నళిని విద్యార్దులకు బింకిం చంద్ర ఛటర్జీ జీవితాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఝాన్సీ, చరిత్ర విభాగాధిపతి అరుణ అధ్యాపకురాలు పాల్గొన్నారు.

ఈనాడు : 19.03.2019

## నేడు బైబిలు తెలుగు భాష్య సంపుటాల ఆవిష్కరణ

కరీంనగర్, న్యూస్‌టుడే: బైబిలు పాత నిబంధన గ్రంథాన్ని వ్యవహారిక భాషలో మొట్టమొదటిసారిగా ప్రజల ముందుకు తెస్తున్నట్లు లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ ఓ ప్రకటనలో తెలిపారు. దాదాపు 5 దశాబ్దాల నుంచి క్రైస్తవ సాహిత్య రచనలో తెలుగు ప్రాంత ప్రజలను చైతన్య వంతుల్ని చేస్తున్న ఫాదర్ పూదోట జోజయ్య రూపొందించిన బైబిలు తెలుగు భాష్య సంపుటాలను మంగళవారం సాయంత్రం లయోల కళాశాలలో ఆవిష్కరిస్తామని ఆయన చెప్పారు.

సాక్షి : 20.02.2019

# లయోలాలో ఘనంగా 'సంహతి 2019'



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న కళాశాల సిబ్బంది

సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్): నగరంలోని ఆంధ్ర లయోలా కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'సంహతి 2019' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పులూరి మీనా(ఐఆర్ఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పోటీ పరీక్షల్లో అర్థశాస్త్ర ప్రాధాన్యతను, అర్థశాస్త్రంపై సంసిద్ధత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఆధునిక అర్థశాస్త్ర పోకడలపై ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ సగాయ రాజు, వైస్ ప్రిన్సిపల్ రెవ. ఫాదర్ మెల్కియార్, డాక్టర్ బేబీ రాణి, వి.ఎస్.సత్యనారాయణ, సత్యవేదం, అర్థశాస్త్ర విభాగం అధ్యపకురాలు లావణ్య, కృష్ణా -గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

* ఈనాడు : 20.03.2019 *

# క్రైస్తవ సాహిత్య కానుకలు.. జోజయ్య రచనలు

## బైబిలు తెలుగు భాష్య సంపుటాల ఆవిష్కరణ



ఫాదర్ జోజయ్యను సన్మానిస్తున్న బిషప్ రాజారావు

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** తెలుగులో కథోలిక సాహిత్యం కొరత ఉన్న తరుణంలో ఫాదర్ జోజయ్య రచనలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని విజయవాడ బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు అన్నారు. ఆంధ్ర లయోల విద్యాసంస్థల్లో దాదాపు 5 దశాబ్దాలుగా క్రైస్తవ సాహిత్య రచనలతో చైతన్యం తీసుకొచ్చిన ఫాదర్ పూదోట జోజయ్య స్వామి రచించిన 'బైబిలు తెలుగు భాష్య సంపుటాల' ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం కళాశాలలో నిర్వహించారు. బిషప్ రాజారావు మాట్లాడుతూ తెలుగు, హిబ్రూ భాషల్లో పండితులైన జోజయ్య భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయులని, ఆయన రాసిన గ్రంథాలు దివ్యమైన కానుకలని అభివర్ణించారు. బైబిలు గ్రంథాన్ని తెలుగు వ్యవహార భాషలోకి అనువదించిన తీరు అద్భుతమన్నారు. ఆయన రాసిన 12 పుస్తకాలు కథోలిక భక్తులకు ఎంతో అవసరమని చెప్పారు. ఏసుసభ ఆంధ్రా ప్రొవెన్షియల్ ఫాదర్ అమల రాజ్ మాట్లాడుతూ బైబిలు రచనా సాహిత్యంలో 50 వసంతాలు పూర్తి చేసుకోవడం పూర్వజన్మ సుకృతమేనని, ఏసుసభ సభ్యునిగా ఎంతో గర్వకారణమన్నారు. తొలుత ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్ జోజయ్య జీవిత విశేషాలు, గ్రంథ రచన తీరుతెన్నులను వివరించారు. ఫాదర్ జాన్ మాట్లాడుతూ జోజయ్య రచించిన 'అతని అడుగు జాడలలో...' పుస్తకాన్ని సమీక్షించారు. అనంతరం ఫాదర్ జోజయ్యకు పాదాల ప్రక్షాళన, పండిత కంకణం, తలపాగా ధారణతో అతిథులు, అధ్యాపకులు సన్మానించారు. డాక్టర్ గుమ్మా సాంబశివ రావు నవరత్నాలతో అభినందించారు. జోజయ్యను క్రైస్తవ సాహిత్య పితామహునిగా కీర్తించారు. చివరిగా ఫాదర్ జోజయ్య స్వామి మాట్లాడుతూ తన జీవితాన్ని బైబిలు వ్యాఖ్యానాల రచనలతోనే కొనసాగిస్తానన్నారు. వేడుకల్లో కళాశాల రెక్టార్ ఫాదర్ బాలస్వామి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ్ రాజ్, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, డాక్టర్ జోబ్ సుదర్శన్, గ్రంథాలయాధికారి ప్రసాద్, వివిధ సంస్థలకు చెందిన ఫాదర్లు, సిస్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి : 20.03.2019

# బైబిల్ భాష్య సంపుటాల ఆవిష్కరణ



**భారతీనగర్, మార్చి 19 :** పూదోట జోజయ్య స్వామి రచించిన బైబిల్ భాష్య సంపుటావళి రెండో ముద్రణను తెలగతోటి జోసఫ్ రాజారావు మంగళవారం ఆంధ్ర లయోల సెమినార్ హాల్లో ఆవిష్కరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.సి.కిషోర్ మాట్లాడుతూ జోజయ్య జీవిత విశేషాలు, గ్రంథ రచనలు వివరించారు. అనంతరం అతని అడుగుజాడల్లో అనే పుస్తకాన్ని ఫాదర్ అమలరాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి: 20.03.2019

# బైబిల్ భాష్య సంపుటాల ఆవిష్కరణ



భారతీనగర్, మార్చి 19 : పూదోట జోజయ్య స్వామి రచించిన బైబిల్ భాష్య సంపుటావళి రెండో ముద్రణను తెలగతోటి జోసఫ్ రాజారావు మంగళవారం ఆంధ్ర లయోల సెమినార్ హాల్లో ఆవిష్కరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.సి.కిషోర్ మాట్లాడుతూ జోజయ్య జీవిత విశేషాలు, గ్రంథ రచనలు వివరించారు. అనంతరం అతని అడుగుజాడల్లో అనే పుస్తకాన్ని ఫాదర్ అమలరాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

* ప్రజాశక్తి : 23-01-2019 *

# స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విజయవాడలోని ఆంధ్రా లయోల కళాశాలలో ఎపిపిఎస్‌సి, సీమెన్స్ వారు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉత్సాహభరితంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో సంవత్సరం చదువుతున్న డిగ్రీ బియస్సీ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు ఉపాధి హితమైన శిక్షణా తరగతులు జనవరి 21 నుండి ప్రారంభమై జనవరి 28 వరకు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియార్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులును ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాలలో డైరెక్టర్ రెవ. ఫా. డా. ఏ. ఫ్రాన్సిస్ జేవీయర్ ఎస్.జె, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రెవ. ఫా. డా. జి.ఎ. పి.కిషోర్ ఎస్.జె, వైస్ ప్రిన్సిపల్ రెవ. ఫా. యస్. మెల్కియోర్ ఎస్.జె ప్రారంభించారన్నారు. ఇందులో 37 మంది విద్యార్థులు "బేసిక్స్ ఆఫ్ పియల్సీ" అను కోర్సులో ఉపాధి శిక్షణా తరగతులను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఆటోమేషన్, రోబోటిక్స్ ఇండస్ట్రీలో పిఎల్సీకి ఉన్న ప్రాముఖ్యత ఈ శిక్షణా తరగతుల్లో నేర్చుకుంటున్నామని ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బి.బాలాజీ భాను, లెక్చరర్లు ఎల్.ఏకాంబరం, పి.సాయిరాం, ఏ.కాంతారావు, యన్.లక్ష్మీకాంత్, సిహెచ్. ప్రవీణ్ బాబు, బి.శశి నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు



2018-2019

23-01-2019

23-01-2019

# యువతలో చైతన్యం రావాలి

- సత్యం గురించి తెలుసుకోవాలి
- ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ కిషోర్



సదస్సులో మాట్లాడుతున్న లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్

లబ్బీపేట: యువత చైతన్యవంతులై సత్యం గురించి తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ జీఏపీ కిషోర్ అన్నారు. మాటిస్సోరి మహిళా కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశంలో 19,20 శతాబ్దాలలో జరిగిన సామాజిక , సాంస్కృతిక పునరుజ్జీవనాలు ద్వారా జరిగిన చైతన్యం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ సాంకేతిక విలువలు పెరగడం వలన, వస్తు మార్పిడి విధానం ద్వారా ప్రపంచీకరణ వైపు అడుగులు వేసినట్లు తెలిపారు. ప్రవేట వ్యక్తులు రావడం ద్వారా సత్యం వైపు సమ్మిళతంగా మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. మరో అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రశాఖ విభాగాధిపతి హెచ్ అర్జునరావు మాట్లాడుతూ ఐరోపా దేశాలలో 14,15, 16వ శతాబ్దాల్లో వచ్చిన సామాజిక ఆర్థిక, రాజకీయ పునరుజ్జీవాల ద్వారా చైతన్యం వచ్చి, కొత్త రకాలైన ఇన్నోవేషన్స్ రావడానికి కారణాలైనట్లు తెలిపారు. అందులో ముఖ్యంగా ప్రింటింగ్ ప్రెస్, బల్బు, అచ్చు యంత్రం కనుగొనడం ద్వారా అనేక మార్పులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా లయోలా కళాశాల చరిత్ర అధ్యాపకులు ముప్పా శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ్ సుందర్‌రాజు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ లక్ష్మి, అకడమిక్ కో ఆర్డినేటర్ రాధికానాయుడు, అరుణ, దయానిధి పాల్గొన్నారు.

23.02.2019

## నాయకత్వ లక్షణాలు పెంపు



చిన్నతనంలోనే క్రమశిక్షణ అలవర్చుకునే విధానాన్ని ఎన్‌సీసీ కల్పించింది. సమాజంలో స్థితిగతులు, ఇతరుల పట్ల అవగాహన, నాయకత్వ లక్షణాలను పెంపొందించే అవకాశం ఏర్పడింది. యుక్తవయస్సులో మనస్సును అదుపులో ఉంచి సన్మార్గంలో వెళ్లేటట్లు శిక్షణ ఉంటుంది. క్యాడెట్ స్థాయి నుంచి జూనియర్ అండర్ ఆఫీసర్ స్థాయికి చేరాను. రాష్ట్ర రాజధానిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలు, సికింద్రాబాద్‌లో జరిగిన యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రాం, తిరుపతిలో జరిగిన ఇంటర్ గ్రూపు పోటీల్లో కేడెట్ల ప్రతినిధిగా వెళ్లాను. - **అనిల్ కుమార్, జూనియర్ అండర్ ఆఫీసర్, ఎన్‌సీసీ ఆర్మీ, ఆంధ్రా లయోలా కళాశాల**

# NCC ACTIVITIES DURING 2018-2019

1. Practical exams for NCC cadets:

C certificate Practical examination was held in Maris stella college , Vijayawada by Kakinada group to the three wings(Army,navy,air) on **February 23rd,2019**

The exam was attended by 565 cadets overall from three wings and was headed by 19(A ) bn. Eluru Commanding Officer Col. Leeladhar and other associated officers.



2

సాక్షి : 26-01-2019

# క్రీడలతో మానసికోల్లాసం

- శాప్ చైర్మన్ అంకమ్మ చౌదరి
- లయోలలో ఉత్సాహంగా స్పోర్ట్స్ డే

గుణదల: క్రీడలు మానసిక, శారీర కోల్లాసానికి దోహద పడతాయని శాప్ చైర్మన్ అంకమ్మ చౌదరి అన్నారు. ఆంధ్రలయోల కళాశాలలో స్పోర్ట్స్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంకమ్మ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా క్రీడలపై కూడా ఆసక్తి కనబరచాలన్నారు. యువ శక్తి అధికంగా ఉన్న మన దేశంలో క్రీడలో పతకాల సంఖ్య మరింతగా పెరగాలన్నారు. నిరాశ, నిస్పృహలను వీడి విద్యార్థిని విద్యార్థులు క్రీడా రంగంలో అభ్యున్నతి సాధించాలన్నారు. ఆధునిక ప్రపంచంలో అనేక దేశాలు క్రీడలలో ప్రగతి సాధిస్తున్నాయని గుర్తుచేశారు. మన దేశం మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని కాంక్షించారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తమ కళాశాల ఎంతగానో కృషి చేస్తుందన్నారు.





400 మీటర్ల పరుగు పందెంలో పరిగెడుతున్న క్రీడాకారులు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న శ్యాప్ చైర్మన్ అంకమ్మచౌదరి



ఫైర్ విన్యాసాలు చేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు అబ్బురపరిచాయి. 100 మీటర్స్ రన్, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఫైర్ జంప్ ప్రధానాకర్షణగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, డైరెక్టర్ ఫాదర్ బాలశౌరి, ఫాదర్ మెల్కియోర్, కళాశాల పీడీ నాగేంద్ర ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు : 26.01.2019

# ఉత్సాహంగా ఆటలపోటీలు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** నేటి క్రీడాకారులే.. రేపటి సెలబ్రిటీలని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ డాక్టర్ పోలినేని అంకమ్మచౌదరి పేర్కొన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల వార్షిక క్రీడా దినోత్సవానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యను కోల్పోతారనే అపోహ ఉందని, విద్యతో పాటు క్రీడల్లో రాణించిన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారన్నారు. అనంతరం వార్షిక క్రీడా పోటీలతో పాటు అంతర్ వర్సిటీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందించారు. తొలుత జాతీయ జెండాను ఎగురవేసి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కళాశాల ఫాస్టెస్ట్ రన్నర్లు ఎన్.మనీష, జి.రవిచంద్‌లు క్రీడా జ్యోతిని వెలిగించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. పీజీ విభాగంలో 66 పాయింట్లతో ఎంబీఏ బృందం, డిగ్రీ విభాగంలో 122 పాయింట్లతో ద్వితీయ డిగ్రీ బృందం ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లను కైవసం చేసుకున్నాయి. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ హవెరాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ జీఏపీ కిషోర్, రెక్టర్ ఫాదర్ బాలశౌరి, వ్యాయామ విద్య విభాగాధిపతి జేవీ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అంకమ్మచౌదరి చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న విజేతలు

ఆంధ్రజ్యోతి : 31.01.2019

ధనుర్ధారి అర్జునుడిని మించిన ప్రతిభావంతుడిగా ఏకలవ్యుడు ఎదిగిన తీరు ఇతిహాసాల్లో చదివాం. గురువుతో సంబంధం లేకుండా స్వయంగా విద్యనభ్యసించిన అలాంటి ఏకలవ్యులెందరో నేడు కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నారు. సంగీతంతో పాటు క్యారమ్స్, చెస్, రన్నింగ్‌లో నగర దివ్యాంగ విద్యార్థులు అద్భుతః అద్భుతోభ్యయః అనిపిస్తున్నారు. ఎలాంటి అంశాల్లోనైనా డిబేట్‌లలో పాల్గొంటూ వీక్షకులను అబ్బురపరుస్తున్నారు. తినగ తినగ వేము తియ్యనుండు.. అనగ అనగ రాగమతిశయిల్లుచునుండు.. అనే రీతిన సంగీతాన్ని పదేపదే విన్న ఆ దివ్యాంగులు కీబోర్డుపై పదనిసలు అలవోకగా పలికిస్తున్నారు. నగరంలోని ఆంధ్రా లయోల కళాశాలలో డిగ్రీ చదువుతున్న దాదాపు 24 మంది విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కో విభాగంలో, కొందరు మూడేసి విభాగాల్లో సత్తా చాటుతున్నారు. ఇదంతా ఎలా నేర్చుకున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే.. తమ కళ్లు తీసుకున్న దేవుడు అందుకు ప్రతిగా ఆ ప్రతిభను తమకు ఇచ్చాడేమోనని చెబుతారు వారు.

- పాటలతో పాటు పలు అంశాల్లో దివ్యాంగుల ఘనత
- కీబోర్డులో ఏకలవ్య శిష్యులుగా..
- రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణింపు
- లయోల కళాశాల దివ్యాంగ విద్యార్థుల ప్రతిభ

# చూపుతిప్పలేని ప్రతిభా పాటవాలు


కీబోర్డుపై బాణీలు వినిపిస్తున్న దివ్యాంగ విద్యార్థి

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** వారంతా శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్నవారే. పుట్టుకతో చూపునకు దూరమైన వారు కొందరైతే, ఎదిగే క్రమంలో దశలవారీగా చూపు కోల్పోయిన వారు మరికొందరు. చూపులేనంత మాత్రాన అన్నీ కోల్పోయినట్లు కాదంటూ గుండె నిబ్బరాన్ని చాటుతున్న ఆ విద్యార్థుల్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. అనితర సాధ్యమైన జ్ఞానాన్ని సంపాదించుకున్న ఆ విద్యార్థులు గురువు లేకుండానే సంగీతాన్ని అవపోసన పట్టేస్తున్నారు. 'నాన్నకు ప్రేమతో.. అంకితం నా ప్రతీ క్షణం..' మొదలు 'భరత్ అనే నేను.. హామీ ఇస్తున్నాను' వంటి రాగాలను బెరుకు లేకుండా, శ్రుతి తప్పకుండా పలికిస్తున్న వినాయక్, సాయి ప్రతిభ నభూతో నభవిష్యత్ అనే రీతిన ఉంటుంది. విద్యా సంబంధ రంగాలతో పాటు క్రీడలు, సంగీతంలోనూ వారు నైపుణ్యం కనబరుస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సాయి పవన్ తదితర విద్యార్థులు 2017, 18 సంవత్సరాల్లో కళాశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన బెస్ట్ మేనేజర్, వ్యాసరచన, చర్చా వేదికలు, క్రీడల్లో రాణించారు. లయోల కళాశాలలో బీఏ, బీఎస్సీ, బీకామ్ చదువుతున్న ఆ 24 మంది విద్యార్థులు విభిన్న రంగాల్లో సత్తా చాటుతుండగా, ఉన్నత ప్రతిభే కాదు ఆలోచనలు కూడా అదే స్థాయిలో ఉన్నాయని చెప్పే వారి మనో నిబ్బరాన్ని చూస్తే ఆశ్చర్యమేస్తుంది. సివిల్స్, హ్యాకింగ్ రంగాల్లో ఎదగాలన్న ఆలోచన కొందరిదైతే, ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రాజకీయాల్లో రాణించాలని ముందుకు సాగుతున్న ఇంకొందరి ఆశయం అందరిలో స్ఫూర్తి నింపుతుంది. లోపాన్ని కూడా సామర్థ్యంగా మార్చుకుంటూ ఎదుగుతున్న ఆ విద్యార్థుల ప్రతిభకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఫిదా అయ్యారు. అవార్డులతో వారిని సత్కరించారు.

## హెల్ప్ ది బ్లయిండ్ ఫౌండేషన్

చెన్నైకు చెందిన హెల్ప్ ది బ్లయిండ్ ఫౌండేషన్ అనే సంస్థ నగరంలోని 43 మంది దివ్యాంగ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తోంది. ఆ సంస్థ ఆధ్వర్యంలో లయోలలో ఏర్పాటుచేసిన రిసోర్స్ సెంటర్ ద్వారా అక్కడి 24 మంది దివ్యాంగులకు ఏడాది పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందిస్తోంది. ఎంఎస్ ఆఫీస్, వర్డ్, ఎక్సెల్, ఇంటర్నెట్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తూ ఆసక్తి ఉన్న విద్యార్థులను బెంగళూరులోని ప్రధాన కార్యాలయంలో ఉత్తమ శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తున్నారు. అలాగే, కమ్యూనికేషన్స్ డెవలప్‌మెంట్, క్రీడలు వంటి రంగాల్లోనూ అభివృద్ధికి కృషి చేస్తోంది. సామాన్య విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని గుర్తింపుపొందేలా ఈ దివ్యాంగులను ముందుకు నడిపించడానికి సదరు సంస్థ ప్రయత్నిస్తుండటం విశేషం.



కీబోర్డుపై పాఠాలు నేర్చుకుంటున్న దివ్యాంగ విద్యార్థులు

### నలుగురికీ ఉపాధి కల్పిస్తాను



క్రీడలు, వ్యాసరచన, చర్చా వేదికల్లో సత్తా చాటాను. 2018లో పీబీ సిద్ధార్థ కళాశాల నిర్వహించిన చర్చా వేదికలో ప్రథమ బహుమతి అందుకున్నాను. బెంగళూరులో జాతీయస్థాయిలో జరిగిన బెస్ట్ మేనేజర్ పోటీల్లోనూ ప్రథమ స్థానాన్ని పొందాను. స్వయంగా ఒక సంస్థను స్థాపించి నలుగురికీ ఉపాధి కల్పించాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్నాను. సామగ్రి తయారీ, నైపుణ్యాభివృద్ధి వంటి సంస్థలను స్థాపించాలనుంది.

- శ్రీకాంత్‌రెడ్డి, బీకామ్

### ముఖ్యమంత్రే నా స్ఫూర్తి



ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ప్రతిభా పురస్కార వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రతిభా అవార్డును అందుకోవడం మరిచిపోలేని ఘటన. ఆయన ఆలోచనాశక్తి, ముందుచూపును స్ఫూర్తిగా తీసుకుని నేను కూడా రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటున్నాను. అభివృద్ధి చెందుతున్న భారతదేశం.. అన్న వాక్యాన్ని అభివృద్ధి చెందిన భారతదేశం..గా చేసి చూపించాలన్నదే నా ధ్యేయం. చిన్నతనంలో మా పిన్ని కీబోర్డును బహుమతిగా ఇచ్చింది. దాంతోనే సాధన చేసేవాడ్ని. విన్న ప్రతి పాటను కంపోజ్ చేసేవాడ్ని. రానురానూ సంగీతం అలవాటైపోయింది.

- సాయి వినాయక్, బీఏ (ఇంగ్లీష్)

### వైట్ హ్యాకర్‌గా ఉద్యోగం చేయాలనుంది



కంప్యూటర్‌లోని ప్రతి అంశాన్ని ఫింగర్ టిప్స్‌పై ఉంచుకోవాలని ఆశిస్తాను. నా సొంత సిస్టమ్‌లో ఉన్న హార్డ్‌వేర్ సమస్యలను నేనే పరిష్కరించుకుంటాను. సివిల్స్ ద్వారా ఐఎఫ్ఎస్ అవ్వాలని ఉంది. లేదా సాఫ్ట్‌వేర్‌లో వైట్ హ్యాకర్‌గా ఎదగాలన్నది నా ధ్యేయం.

- ముషారఫుద్దీన్, బీఏ (ఇంగ్లీష్)

ఈనాడు : 31.03.2019

# ANDHRA LOYOLA COLLEGE

(AUTONOMOUS):: VIJAYAWADA-520 008

(A CHRISTIAN MINORITY INSTITUTION)

ACCREDITED AT 'A+' GRADE WITH 3.66 CGPA in III Cycle By NAAC

SELECTED UNDER THE STAR COLLEGE SCHEME OF DBT AND FIST PROGRAMME OF DST, GOVT. OF INDIA

## Applications are invited for the following TEACHING AND NON TEACHING POSTS

**UNDERGRADUATE COURSES:**

English, Mathematics, Statistics, Physics, Sanskrit, Chemistry, Political Science, Botany, Micro-Biology, Zoology, Environmental Science, Food Technology (M.Tech), Paramedical (MLT, Radiology, Imaging Technology) Computer Science-Big Data Analytics, Artificial Intelligence, Electronics, Economics, Commerce, Bachelor in Business Administration (BBA)-Logistics, Retail Management/Aviation Management, Visual Communication, Animation, Visual Effects.

**Note: Requirement for Visual Communication**: M.Sc Visual Communication or M.A. Mass Communication, Certificate in Animation Design, Diploma in VFX.

**POST GRADUATE COURSES:**

MBA (Finance/Marking/HR), M.Sc (Maths, Physics, Chemistry, Botany)

**Eligibility**: 55% in relevant P.G.Course.

**Note**: Persons with NET/SET/M.Phil/Ph.D with experience in teaching, engaged in Research Projects and Proficiency with Computers will be preferred.

**NON-TEACHING:**

Programmer, Office Assistant, Technician (MLT, Radiology, Imaging Technology, Hardware), Electrician, Attender (Male)

**Note**: Persons with minimum Degree Qualification and Proficiency in English Language, Typing and Computer Knowledge are eligible for Office Assistant.

Relevant Application could be downloaded from our College Website www.andhraloyolacollege.ac.in and the filled in application along with the scanned copies of all the required certificates could be forwarded to our e-mail Id: correspondentalc@gmail.com on or before 05.04.2019.

**Date : 31.03.2019** **CORRESPONDENT**

THE HINDU
31-03-2019

# ANDHRA LOYOLA COLLEGE

(AUTONOMOUS):: VIJAYAWADA-520 008
(A CHRISTIAN MINORITY INSTITUTION)
ACCREDITED AT 'A+' GRADE WITH 3.66 CGPA in III Cycle By NAAC
SELECTED UNDER THE STAR COLLEGE SCHEME OF DBT
AND FIST PROGRAMME OF DST, GOVT. OF INDIA

## Applications are invited for the following TEACHING AND NON TEACHING POSTS

**UNDERGRADUATE COURSES:**
English, Mathematics, Statistics, Physics, Sanskrit, Chemistry, Political Science, Botany, Micro-Biology, Zoology, Environmental Science, Food Technology (M.Tech), Paramedical (MLT, Radiology, Imaging Technology) Computer Science-Big Data Analytics, Artificial Intelligence, Electronics, Economics, Commerce, Bachelor in Business Administration (BBA)-Logistics, Retail Management/Aviation Management, Visual Communication, Animation, Visual Effects.

**Note: Requirement for Visual Communication:** M.Sc Visual Communication or M.A. Mass Communication, Certificate in Animation Design, Diploma in VFX.

**POST GRADUATE COURSES:**
MBA (Finance/Marking/HR), M.Sc (Maths, Physics, Chemistry, Botany)
**Eligibility:** 55% in relevant P.G.Course.
**Note:** Persons with NET/SET/M.Phil/Ph.D with experience in teaching, engaged in Research Projects and Proficiency with Computers will be preferred.

**NON-TEACHING:**
Programmer, Office Assistant, Technician (MLT, Radiology, Imaging Technology, Hardware), Electrician, Attender (Male)
**Note:** Persons with minimum Degree Qualification and Proficiency in English Language, Typing and Computer Knowledge are eligible for Office Assistant.

Relevant Application could be downloaded from our College Website www.andhraloyolacollege.ac.in and the filled in application along with the scanned copies of all the required certificates could be forwarded to our e-mail Id: correspondentalc@gmail.com on or before 05.04.2019.

**Date : 31.03.2019** **CORRESPONDENT**

DECCAN CHRONICLE
31-03-2019


ANDHRA LOYOLA COLLEGE

(AUTONOMOUS):: VIJAYAWADA-520 008
(A CHRISTIAN MINORITY INSTITUTION)
ACCREDITED AT 'A+' GRADE WITH 3.66 CGPA in III Cycle By NAAC
SELECTED UNDER THE STAR COLLEGE SCHEME OF DBT
AND FIST PROGRAMME OF DST, GOVT. OF INDIA

Applications are invited for the following TEACHING AND NON TEACHING POSTS

UNDERGRADUATE COURSES:
English, Mathematics, Statistics, Physics, Sanskrit, Chemistry, Political Science, Botany, Micro-Biology, Zoology, Environmental Science, Food Technology (M.Tech), Paramedical (MLT, Radiology, Imaging Technology) Computer Science-Big Data Analytics, Artificial Intelligence, Electronics, Economics, Commerce, Bachelor in Business Administration (BBA)-Logistics, Retail Management/Aviation Management, Visual Communication, Animation, Visual Effects.

Note: Requirement for Visual Communication: M.Sc Visual Communication or M.A. Mass Communication, Certificate in Animation Design, Diploma in VFX.

POST GRADUATE COURSES:
MBA (Finance/Marking/HR), M.Sc (Maths, Physics, Chemistry, Botany)
Eligibility: 55% in relevant P.G.Course.
Note: Persons with NET/SET/M.Phil/Ph.D with experience in teaching, engaged in Research Projects and Proficiency with Computers will be preferred.

NON-TEACHING:
Programmer, Office Assistant, Technician (MLT, Radiology, Imaging Technology, Hardware), Electrician, Attender (Male)
Note: Persons with minimum Degree Qualification and Proficiency in English Language, Typing and Computer Knowledge are eligible for Office Assistant.

Relevant Application could be downloaded from our College Website www.andhraloyolacollege.ac.in and the filled in application along with the scanned copies of all the required certificates could be forwarded to our e-mail Id: correspondentalc@gmail.com on or before 05.04.2019.

Date : 31.03.2019 CORRESPONDENT